


TGTEL/25/A31

# నేటి దిక్సూచి
తెలుగు దిన పత్రిక

నేటి దిక్సూచి
తెలుగు దినపత్రిక
రిపోర్టర్స్ కావలెను
నూతనంగా వెలువడుతున్న నేటి దిక్సూచి తెలుగు దీనపత్రికలో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ రాష్టాలలో క్రింద తెలుపబడిన కాటగేరిరిలో విలేకరులు కావలెను.
- జిల్లా బ్యూరో లు
- జిల్లా ఇంచార్జి లు
- నియోజకవర్గ రిపోర్టర్లు
- మండల రిపోర్టర్లు
ఆసక్తి గలవారు క్రింది నంబరను సంప్రదించండి
Call : 9100900931

ప్రచురణ. రంగారెడ్డి, సంపుటి:01 సంచిక :145 ఎడిటర్ పి. అలివేలు పేజీలు : 04, వెల. 2రూ/ సోమవారం- 22 - జూన్- 2026

## అన్నదాత సుఖీభవ: రైతుల ఖాతాల్లోకి రూ.3,125 కోట్లు జమ చేసిన సీఎం చంద్రబాబు



చిలకలూరిపేట నియోజకవర్గం లింగంగుట్లలో

అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో పాల్గొన్న సీఎం

46.85 లక్షల మంది రైతుల ఖాతాల్లోకి రూ.3,125 కోట్లు విడుదల

తొలి విడతగా ఒక్కో రైతుకు రూ.7 వేల చొప్పున ఆర్థిక సాయం

కడప, కర్నూలులో వేస్ట్ టూ ఎనర్జీ ప్లాంట్లకు వర్చువల్‌గా శంకుస్థాపన

వ్యవసాయ స్టాళ్లను పరిశీలించి రైతులతో మాట్లాడిన ముఖ్యమంత్రి

అమరావతి: రాష్ట్రంలోని లక్షలాది మంది రైతులకు ప్రభుత్వం అండగా నిలిచింది. 2026 ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి పీఎం కిసాన్ - అన్నదాత సుఖీభవ పథకం కింద తొలి విడత ఆర్థిక సాయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు విడుదల చేశారు. చిలకలూరిపేట నియోజకవర్గం లింగంగుట్ల మిగతా..2లో

## రెండు రాష్ట్రాల్లోని పలు జిల్లాలకు భారీ వర్ష సూచన



ఏపీ, తెలంగాణకు భారీ వర్ష సూచన..

ఉరుములు, పిడుగులతో ముంచెత్తనున్న వానలు

తెలుగు రాష్ట్రాల్లో నేటి నుంచి చల్లబడనున్న వాతావరణం

హైదరాబాద్‌లో రాత్రి పూట మారనున్న వాతావరణం

హైదరాబాద్: తెలుగు రాష్ట్రాల్లో వాతావరణం ఎప్పుడు ఎలా మారుతుందో అర్థం కాని పరిస్థితి నెలకొంది. ఇప్పటికే రుతుపవనాలు ఎంట్రీ ఇచ్చినా, అక్కడక్కడ మాత్రమే వర్షాలు కురిశాయి.. అయితే, నేటి నుంచి వాతావరణం పూర్తిగా చల్లబడనుందని, ఇరు రాష్ట్రాల్లో పిడుగులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని మిగతా..2లో

## పవన్ కళ్యాణ్ తెలంగాణ రాజకీయాల్లో జోక్యం చేసుకుంటే జరిగేదిదే




- పవన్ కళ్యాణ్ పై టీఆర్ఎస్ చీఫ్ కల్వకుంట్ల కవిత మరోమారు తీవ్ర వ్యాఖ్యలు చేశారు.
- హనుమకొండ జిల్లాలో నేడు జరిగిన ప్రెస్ మీట్‌లో టీఆర్ఎస్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌పై తీవ్ర వ్యాఖ్యలు చేశారు.
- తెలంగాణలో బలమైన ప్రతిపక్షం ఏర్పాటు కోసం ప్రజలు ఎదురు చూస్తున్నారని, అందుకోసమే తమ పార్టీ పుట్టిందని ఆమె స్పష్టం చేశారు.

హైదరాబాద్: పవన్ కళ్యాణ్ తెలంగాణకు రావచ్చు, సినిమాలు తీసుకోవచ్చు, ప్యాకప్, మేకప్ చేసుకోవచ్చు.

## వీబీజీ రామ్‌జీ చట్టంపై కేంద్రానికి
# మంత్రి సీతక్క లేఖ

- వీబీజీ రామ్‌జీ చట్టాన్ని వ్యతిరేకిస్తూ కేంద్ర ప్రభుత్వానికి నిరసన లేఖ రాశామని మంత్రి సీతక్క పేర్కొన్నారు.
- నూతన చట్టాన్ని ఉపసంహరించాలని కేంద్రాన్ని డిమాండ్ చేస్తున్నామని తెలిపారు.



హైదరాబాద్, జూన్ 20, : వీబీజీ రామ్‌జీ చట్టాన్ని వ్యతిరేకిస్తూ కేంద్ర ప్రభుత్వానికి నిరసన లేఖ రాశామని మంత్రి సీతక్క పేర్కొన్నారు. నూతన చట్టాన్ని ఉపసంహరించాలని కేంద్రాన్ని డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. నూతన చట్టంపై అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ మూడు వేర్వేరు లేఖలు కేంద్రానికి పంపించామని వెల్లడించారు. ఈరోజు (శనివారం) హైదరాబాద్‌లోని సచివాలయంలో మీడియాతో మంత్రి సీతక్క మాట్లాడారు. ఎంజీఎన్ఆర్ఈజీఎస్‌ను యథాతథంగా కొనసాగించి గ్రామీణ పేదల ఉపాధి హక్కును కేంద్రం కాపాడాలని డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీల అధికారాలను బలహీనపరిచే నిబంధనలని వెంటనే సవరించాలని విజ్ఞప్తి చేశారు. వీబీజీ రామ్‌జీ నిధుల కేటాయింపు విధానం పేదలు, దళితులు, గిరిజనులకు అన్యాయం చేస్తోందని పేర్కొన్నారు. మిగతా..2లో

## SBIకి భారీ షాక్ ఇవ్వనున్న
# తెలంగాణ ప్రభుత్వం?




- రాయదుర్గం నాలెడ్జ్ సిటీలోని ప్రధాన భూముల వేలం వ్యవహారం ఇప్పుడు పెద్ద వివాదంగా మారింది.
- ఈ వేలంలో ఎకరానికి రూ.237 కోట్ల రికార్డు ధర పలికిన నేపథ్యంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా హైకోర్టును ఆశ్రయించడంతో తెలంగాణ ప్రభుత్వం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తోంది.
- దీంతో SBIతో ఉన్న అన్ని ఖాతాలు, డిపాజిట్లను ఇతర బ్యాంకులకు మార్చాలని ప్రభుత్వం ఆలోచిస్తోంది.
- రాయదుర్గం భూముల వేలం.. తమ భూమి ఉందని కోర్టుకు వెళ్ళిన ఎస్బీఐ

హైదరాబాద్ : రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం రాయదుర్గం

## నేను లేకుంటే ఇజ్రాయిల్ నాశనమయ్యేదే..




- నెతన్యాహూకు తనకు మధ్య బలమైన బంధం ఉందని చెబుతూనే, ఆయనను "అదుపులో" ఉంచాల్సి వస్తోందని
- పొరుగు దేశాలపై ఇజ్రాయిల్ దాడి చేయకుండా తాను ఆపగలనని అన్నారు.
- ఇరాన్ యుద్ధంలో తాను ఇజ్రాయిల్‌కు భద్రత కల్పించానని ట్రంప్ చెప్పారు.

ఢిల్లి : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఇజ్రాయిల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహూ గురించి సంచలన వ్యాఖ్యలు చేశారు. నెతన్యాహూకు తనకు మధ్య బలమైన

## భారత్ ధర్మసత్రం కాదు
# అమిత్ షా వ్యాఖ్యలు

- చొరబాటుదారులను ఓటు బ్యాంకుగా మార్చుకుంటున్నారని విమర్శలు
- ప్రతి చొరబాటుదారుడినీ గుర్తించి దేశం నుంచి పంపిస్తామని స్పష్టీకరణ
- ఈ దేశానికి చెందిన వారు మాత్రమే ఇక్కడుంటారని ఉద్ఘాటన




ఢిల్లి : శివసేన (యూబీటీ) అధినేత ఉద్ధవ్ ఠాక్రే, కాంగ్రెస్ పార్టీలపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. భారత్ ధర్మసత్రం కాదని, ఈ దేశం పౌరులకు మాత్రమే ఇక్కడ నివసించే హక్కు ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. దేశంలోని ప్రతి చొరబాటుదారుడినీ గుర్తించి, వారిని వెళ్లగొడతామని హెచ్చరించారు. శనివారం మహారాష్ట్రలోని కొల్హాపూర్‌లో మహాలక్ష్మి ఆలయ అభివృద్ధి పనులకు శంకుస్థాపన

## కాంగ్రెస్ పాలనలో వెనుకబడ్డ తూర్పు
# భారత్ అభివృద్ధికి ద్వారంగా మారింది

- ఒడిశాలో రూ.47,600 కోట్లకు పైగా విలువైన ప్రాజెక్టులకు ప్రారంభం
- కాంగ్రెస్ పాలనలో తూర్పు భారత్ నిర్లక్ష్యానికి గురైందని ప్రధాని విమర్శ
- రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మోదీ



ఢిల్లి : కాంగ్రెస్ పాలనలో తూర్పు భారత్ అభివృద్ధికి దూరంగా ఉండిపోయిందని, అయితే ప్రస్తుతం అదే ప్రాంతం దేశ ప్రగతి, అభివృద్ధికి ప్రధాన ద్వారంగా మారుతోందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఒడిశాలో బీజేపీ ప్రభుత్వం రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా మయూర్‌భంజ్ జిల్లా రైరంగ్‌పుర్‌లో నిర్వహించిన 'వికాస్ రా ధారా ఒడిశా సారా' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. మిగతా..2లో

## అరుదైన వ్యాధిగ్రస్థులకు గుడ్ న్యూస్.. ప్రత్యేక పాలసీపై కూటమి ప్రభుత్వం కసరత్తు..




- ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. అరుదైన వ్యాధిగ్రస్థులకు అండగా నిలిచేందుకు ముందుకొచ్చింది.
- ఈ మేరకు ప్రత్యేక పాలసీ రూపొందించేందుకు ఏపీ ప్రభుత్వం సిద్ధమైనట్లు వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు.

అమరావతి: ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. అరుదైన వ్యాధిగ్రస్థులకు అండగా నిలిచేందుకు ముందుకొచ్చింది.

## చిన్నారులతో కలిసి రాగి జావ
# తాగిన సీఎం చంద్రబాబు..

- లింగంగుంట్ల అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించిన సీఎం చంద్రబాబు
- చిన్నారులతో కలిసి నేలపై కూర్చుని రాగి జావ సేవించిన ముఖ్యమంత్రి
- అన్నదాత సుఖీభవ కింద రైతుల ఖాతాల్లోకి రూ.3,125 కోట్లు జమ
- రాష్ట్రంలోని 44,346 అంగన్‌వాడీలకు ఇండక్షన్ స్టవ్‌ల పంపిణీ ప్రారంభం
- ప్రకృతి సేద్యంపై రైతులతో ముఖాముఖి నిర్వహించనున్న సీఎం





అమరావతి : ముఖ్యమంత్రి చంద్రబాబు చిన్నారులతో కలిసిపోయారు. వారితో పాటే నేలపై కూర్చుని రాగి జావ తాగారు. పల్నాడు జిల్లా చిలకలూరిపేట మండలం లింగంగుంట్ల గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం నాడు ఈ దృశ్యం ఆవిష్కృతమైంది. స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర, అన్నదాత సుఖీభవ కార్యక్రమాల్లో పాల్గొనేందుకు గ్రామానికి విచ్చేసిన సీఎం.. తన పర్యటనను అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించడంతో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన చిన్నారులతో సరదాగా ముచ్చటిస్తూ, మిగతా..2లో

## భయపెట్టే పాలనకు
# ముగింపు పలకాలి

- ఆంధ్రప్రదేశ్‌లో ప్రజలు ఇప్పుడు పోలీసులకే ఎక్కువగా భయపడే పరిస్థితి వచ్చిందా అని ప్రశ్నించారు.
- రెడ్ బుక్ ప్రకటించిన రోజు నుంచే, పోలీసుల ద్వారా రాజకీయ కక్షసాధింపును ప్రోత్సహిస్తే, పోలీసులు చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకునే పరిస్థితి వస్తుందని,



తాడేపల్లి: "హలో ఇండియా.. చట్టపాలనను 'భయపాలన' భర్తీ చేస్తోంది" అంటూ వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఏపీలోని కూటమి పాలనపై మండిపడుతూ ట్వీట్ చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో ప్రజలు ఇప్పుడు పోలీసులకే ఎక్కువగా భయపడే పరిస్థితి వచ్చిందా అని ప్రశ్నించారు. ఏపీలో భయపెట్టే పాలనకు ముగింపు పలకాలన్నారు. "కస్టడీలో మరణించిన గాదె సాయికృష్ణ మృతదేహాన్ని మిగతా..2లో

మొదటి పేజి తరువాయి

## అన్నదాత సుఖీభవ: రైతుల ఖాతాల్లోకి రూ.3,125 కోట్లు జమ చేసిన సీఎం చంద్రబాబు

వద్ద శనివారం జరిగిన కార్యక్రమంలో ఆయన బటన్ నొక్కి 46.85 లక్షల మంది రైతుల ఖాతాల్లోకి రూ.3,125 కోట్లను జమ చేశారు. ఈ సాయంతో ప్రతి రైతు ఖాతాలో తొలి విడతగా రూ.7,000 జమ అయ్యాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రజావేదిక సభలో పాల్గొన్న ముఖ్యమంత్రి, అంతకుముందు వ్యవసాయ, ఉద్యానవన శాఖలు ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు. రైతులు, మహిళా సంఘాలు నిర్వహిస్తున్న ప్రాసెసింగ్ యూనిట్లు, వర్మీ కంపోస్టు తయారీ, నూనె గింజల మిషన్ వంటి ప్రదర్శనల గురించి ఆసక్తిగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం పీఎం కిసాన్ పథకంపై ప్రధాని మోదీ ప్రసంగించిన కార్యక్రమాన్ని రైతులతో కలిసి సీఎం వీక్షించారు. ఇదే వేదిక నుంచి ముఖ్యమంత్రి 'స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర' కార్యక్రమంలో భాగంగా కడప, కర్నూలు జిల్లాల్లో ఏర్పాటు చేయనున్న వేస్ట్ టూ ఎనర్జీ ప్లాంట్లకు వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు. ఈ ప్లాంట్లు 2026 డిసెంబరు నాటికి కార్యకలాపాలు ప్రారంభిస్తాయని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రులు అచ్చెన్నాయుడు, గొట్టిపాటి రవికుమార్, స్థానిక ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు, ఇతర నేతలు, అధికారులు పాల్గొన్నారు.

## అరుదైన వ్యాధిగ్రస్థులకు గుడ్ న్యూస్.. ప్రత్యేక పాలసీపై కూటమి ప్రభుత్వం కసరత్తు..

ఈ మేరకు ప్రత్యేక పాలసీ రూపొందించేందుకు ఏపీ ప్రభుత్వం సిద్ధమైనట్లు వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. 'నేషనల్ పాలసీ ఫర్ రేర్ డిసీజెస్-2021'కు అనుగుణంగా నూతన పాలసీని త్వరగా తయారు చేసేందుకు చర్యలు చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. ఇందులో భాగంగా ఉచిత వ్యాధి నిర్ధారణ పరీక్షలు, వైద్య సేవలు, బాధితులకు తోడ్పాటును అందించేలా కార్యాచరణ రూపొందిస్తున్నట్లు మంత్రి సత్యకుమార్ చెప్పారు. అలాగే మూడు రిఫరల్ కేంద్రాలు, ఒక సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ ఏర్పాటుకు కసరత్తు చేస్తున్నట్లు తెలిపారు. రేర్ డిసీజెస్ రిజిస్ట్రీ ఏర్పాటు, వైద్యులకు ప్రత్యేక శిక్షణ ఇచ్చేందుకు ప్రణాళికలు రచిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. మరోవైపు పాలసీ తయారీపై సీఎం నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేశ్ ప్రత్యేక శ్రద్ధ పెట్టినట్లు సత్యకుమార్ తెలిపారు. మంత్రి లోకేశ్ చొరవ తీసుకుని పాలసీ తయారీకి సలహాలు, సూచనలు ఇచ్చినట్లు చెప్పారు. అతి త్వరలో పాలసీని రూపొందించి అరుదైన వ్యాధిగ్రస్థులకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుందని మంత్రి సత్యకుమార్ ధీమా వ్యక్తం చేశారు.

## రెండు రాష్ట్రాల్లోని పలు జిల్లాలకు భారీ వర్ష సూచన

వాతావరణ శాఖ తెలిపింది. ఏపీలోని ఉత్తరాంధ్ర, దక్షిణ కోస్తా, రాయలసీమ జిల్లాలపై వర్షాల ప్రభావం ఎక్కువగా ఉండబోతోంది. ముఖ్యంగా శ్రీకాకుళం, విజయనగరం, అల్లూరి సీతారామరాజు, కాకినాడ, విశాఖపట్నం, గుంటూరు, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు, కడప, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో పిడుగులతో కూడిన భారీ వర్షాలు పడే ఛాన్స్ ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. మిగిలిన జిల్లాల్లో తేలికపాటి నుండి మోస్తరు వానలు కురుస్తాయి. తెలంగాణలో నేడు ఉరుములు, మెరుపులతో కూడిన వానలు పడతాయని వాతావరణ శాఖ తెలిపింది. ముఖ్యంగా సెంట్రల్, దక్షిణ తెలంగాణ జిల్లాలపై దీని ప్రభావం తీవ్రంగా ఉంటుంది. సంగారెడ్డి, వికారాబాద్, రంగారెడ్డి, మెదక్, సిద్దిపేట్, మహబూబ్ నగర్, వనపర్తి, నాగర్ కర్నూల్, నారాయణ్ పేట్, నల్గొండ, యాదాద్రి భువనగిరి, జనగాం, కామారెడ్డి జిల్లాల్లో సాయంత్రం నుండి అర్ధరాత్రి సమయంలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. హైదరాబాద్‌లో కూడా పగటిపూట ఎండ ఉన్నప్పటికీ.. రాత్రి సమయంలో వాతావరణం ఒక్కసారిగా మారిపోయి ఉరుములు, పిడుగులతో కూడిన వర్షాలు పడే ముప్పు ఉందని వెదర్ రిపోర్ట్స్ చెబుతున్నాయి.

## నేను లేకుంటే ఇజ్రాయిల్ నాశనమయ్యేదే..

బంధం ఉందని చెబుతూనే, ఆయనను "అదుపులో" ఉంచాల్సి వస్తోందని అన్నారు. ఆక్సియోస్ జర్నలిస్టు మార్క్ కపుటోకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. పొరుగు దేశాలపై ఇజ్రాయిల్ దాడి చేయకుండా తాను ఆపగలనని అన్నారు. నెతన్యాహూ తనను చాలా గౌరవిస్తారని, తాను చెప్పినట్లు చేస్తారని ట్రంప్ చెప్పుకొచ్చారు. ఇటీవల జరిగిన ఇరాన్ యుద్ధంలో తాను ఇజ్రాయిల్‌కు భద్రత కల్పించానని ట్రంప్ చెప్పారు. 2015లో ఇరాన్ అణు ఒప్పందం నుంచి అమెరికా తప్పుకోవాలని తాను తీసుకున్న నిర్ణయం, ఇరాన్ అణ్వాయుధాలు సంపాదించకుండా నిరోధించడంలో తాను కీలక పాత్ర పోషించినట్లు, తద్వారా ఒక పెద్ద ముప్పును తప్పించానని ట్రంప్ అన్నారు. తాను లేకపోతే ఇజ్రాయిల్ నాశనమై ఉండేదని చెప్పారు. తాను ఆ నిర్ణయాలు తీసుకొని ఉండకపోతే ఇజ్రాయిల్ ఈ రోజు ఉండేది కాదని అన్నారు.

## భారత్ ధర్మసత్రం కాదు: అమిత్ షా వ్యాఖ్యలు

చేసిన అనంతరం జరిగిన బహిరంగ సభలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. చొరబాటుదారులను ఓటు బ్యాంకుగా మార్చుకుని రాజకీయ లబ్ధి పొందాలని కాంగ్రెస్, ఉద్ధవ్ ఠాక్రే ప్రయత్నిస్తున్నారని అమిత్ షా ఆరోపించారు. "ఈ దేశం ధర్మసత్రం కాదని వారికి స్పష్టంగా చెప్పదలుచుకున్నాను. ఈ దేశానికి చెందిన వారు మాత్రమే ఇక్కడ ఉంటారు. ప్రతి చొరబాటుదారుడినీ గుర్తించి, దేశం నుంచి తరిమికొడతాం" అని ఆయన పేర్కొన్నారు.

## SBIకి భారీ షాక్ ఇవ్వనున్న తెలంగాణ ప్రభుత్వం?

పన్‌మక్తలోని సర్వే నంబర్ 83/1లోని సుమారు 6.29 ఎకరాల భూమిని తెలంగాణ స్టేట్ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ గతంలో వేలం వేసింది. గౌరా వెంచర్స్ ఎకరానికి రూ.237 కోట్ల చొప్పున బిడ్ వేసి దక్కించుకుంది. ఈ వేలం ద్వారా ప్రభుత్వానికి భారీ ఆదాయం వచ్చే అవకాశం ఉంది.అయితే, ఈ భూమిలో సుమారు 5ఎకరాలు తమవేనని హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది.

### వేలం ప్రక్రియపై హైకోర్టు తాత్కాలిక నిషేధం

2010లో రూ.13.33 కోట్లకు తమకు కేటాయించిన భూమిని ప్రభుత్వం తమ అనుమతి లేకుండా వేలం వేసిందని ఎస్‌బీఐ బ్యాంక్ ఆరోపించింది. హైకోర్టు ఈ వ్యవహారంపై మూడు వారాల వ్యవధిలో స్టే ఇచ్చింది. వేలం ప్రక్రియపై తాత్కాలిక నిషేధం విధించింది. ఈ పరిణామాలపై తెలంగాణ ప్రభుత్వం తీవ్రంగా స్పందించింది. బ్రాంచీల్లో ఉన్న ప్రభుత్వ డిపాజిట్లు, ఖాతాలు, లావాదేవీల వివరాలను సేకరించాలని అధికారులకు సూచించింది.

### 2010లో కేటాయించిన భూమిపై సర్కార్ వర్సెస్ ఎస్బీఐ

అవసరమైతే అన్ని ఖాతాలను ఇతర బ్యాంకులకు మార్చడం ద్వారా ఎస్‌బీఐకి భారీ షాక్ ఇవ్వాలని ప్రభుత్వం ఆలోచిస్తోంది. ఇది జరిగితే ఉద్యోగుల జీతాలు, సంక్షేమ పథకాలు, ప్రభుత్వ లావాదేవీలపై ప్రభావం పడవచ్చు. ప్రభుత్వ వర్గాలు చెబుతున్న ప్రకారం, ఎస్‌బీఐ 2010లో కేటాయించిన భూమిపై నిర్మాణాలు చేపట్టకపోవడంతో కేటాయింపు రద్దు చేశారు. అయితేదీనిని ఆమోదించడం లేదు.

పవన్ కళ్యాణ్ తెలంగాణ రాజకీయాల్లో జోక్యం చేసుకుంటే జరిగేదిదే: కవిత హెచ్చరిక!

### రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చ

ఈ వివాదం హైదరాబాద్ రియల్ ఎస్టేట్ మార్కెట్‌పై కూడా ప్రభావం చూపుతోంది. ఈ పరిణామాలు రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశమవుతున్నాయి. ప్రభుత్వం ఎస్‌బీఐపై తీసుకునే చర్యలు ఏమిటనేది రాబోయే రోజుల్లో స్పష్టమవుతుంది. హైకోర్టు తీర్పు ఈ వివాదానికి కీలకం అవుతుంది.

## పవన్ కళ్యాణ్ తెలంగాణ రాజకీయాల్లో జోక్యం చేసుకుంటే జరిగేదిదే

పవన్ కళ్యాణ్ సినిమాలు చూసి మేం కూడా చప్పట్లు కొట్టొచ్చు. నైజాంలో అన్ని ప్రాంతాల కంటే ఎక్కువ కలెక్షన్లు వస్తాయని, అక్కడివరకే ఉంటే బాగుంటుంది. కానీ తెలంగాణ రాజకీయాల్లో జోక్యం చేసుకోవద్దు అని, జోక్యం చేసుకుంటే చూస్తూ ఊరుకోమని కవిత హెచ్చరించారు. ఆంధ్రప్రదేశ్‌లో రాజకీయాలు చేసుకోవాలని, తెలంగాణలో సినిమాలు తీయాలని సూచించారు.

### పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ పుట్టకముందే తెలంగాణ నినాదం పుట్టింది

తెలంగాణ ఉద్యమం ఆంధ్ర నిరంకుశ పాలన నుంచి బయటపడడం కోసమే జరిగిందని గుర్తు చేశారు. స్వరాష్ట్రం కోసం ఎంతోమంది బలిదానాలు చేశారు. పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ పుట్టకముందే తెలంగాణ నినాదం పుట్టింది అని ఆమె వ్యాఖ్యానించారు. పవన్ కళ్యాణ్ తెలంగాణలో రాజకీయంగా ఫిట్ కాదని స్పష్టం చేశారు. తెలంగాణ సెక్రటేరియట్ వైపు చూస్తే తాము ఊరుకోమని, పవన్ కళ్యాణ్‌కు బలమైన వార్నింగ్ ఇచ్చారు.

### స్వరాష్ట్రంలో ఇతర రాష్ట్రాల నాయకులు జోక్యం చేసుకోవడం సరికాదు

ఆంధ్రప్రదేశ్‌లో అధికారంలో ఉన్నప్పటికీ తెలంగాణలో రాజకీయాలు చేయడానికి వీలు లేదని ఆమె అన్నారు. తెలంగాణ యువతకు ఒకటే చెప్తున్నా పవన్ కళ్యాణ్ ని హీరోగానే చూడండి అంటూ కవిత హితవు పలికారు. గతంలో తెలంగాణ భాషను వెక్కిరించి రాష్ట్రాన్ని కబ్జా చేసిన చరిత్రను గుర్తు చేస్తూ, మళ్లీ అలాంటి ప్రయత్నాలను అనుమతించమని హెచ్చరించారు. తెలంగాణ ఉద్యమం ద్వారా సాధించుకున్న స్వరాష్ట్రంలో ఇతర రాష్ట్రాల నాయకులు జోక్యం చేసుకోవడం సరికాదని అన్నారు.

దైవ సమానుడైన పవన్ కళ్యాణ్ వల్లే నిరంజన్ కుటుంబానికి 5లక్షల సాయం: బండ్ల గణేష్

కవిత వ్యాఖ్యలతో తీవ్ర చర్చ

ప్రజలు ఇప్పుడు బలమైన ప్రతిపక్షాన్ని కోరుకుంటున్నారని, దానికి తమ పార్టీ సిద్ధంగా ఉందని విశ్వాసం వ్యక్తం చేశారు. కవిత వ్యాఖ్యలు పవన్ కళ్యాణ్ అభిమానులు మరియు జనసేన కార్యకర్తల మధ్య తీవ్ర చర్చలకు దారితీస్తున్నాయి. తెలంగాణ-ఆంధ్రప్రదేశ్ మధ్య సంబంధాలు, రాజకీయ సమీకరణాలు మళ్లీ హాట్ టాపిక్‌గా మారాయి. రాబోయే రోజుల్లో ఈ వ్యాఖ్యలు మరిన్ని రాజకీయ పరిణామాలకు దారితీయవచ్చని విశ్లేషకులు ..

# చిన్నారులతో కలిసి రాగి జావ తాగిన సీఎం చంద్రబాబు..

మొదటి పేజి తరువాయి

వారి బాగోగుల గురించి అడిగి తెలుసుకున్నారు. ముఖ్యమంత్రి రాక సందర్భంగా అంగన్‌వాడీ కేంద్రం టీచర్, సహాయకురాలు ఆయనకు స్వాగతం పలికారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'నెట్ జీరో' విధానంలో భాగంగా, రాష్ట్రంలోని అంగన్‌వాడీ కేంద్రాలను కాలుష్యరహితంగా మార్చే కార్యక్రమానికి సీఎం ఇక్కడే శ్రీకారం చుట్టారు. రాష్ట్రవ్యాప్తంగా రూ.32 కోట్ల వ్యయంతో 44,346 అంగన్‌వాడీ కేంద్రాలకు ఇండక్షన్ స్టవ్‌లు, స్టీల్ పాత్రలను పంపిణీ చేసే బృహత్తర పథకాన్ని ఆయన ప్రారంభించారు. ఇందులో భాగంగా లింగంగుంట్ల అంగన్‌వాడీ కేంద్రానికి ఇండక్షన్ స్టవ్, కొత్త పాత్రలను స్వయంగా అందించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ కేంద్రం ద్వారా చిన్నారులకు అందిస్తున్న పౌష్టికాహారం, గర్భిణులు, బాలింతలకు అందుతున్న సేవలపై ఆరా తీశారు. స్టాక్ వివరాలను పరిశీలించారు. అనంతరం, అంగన్‌వాడీ సహాయకురాలు కొత్త ఇండక్షన్ స్టవ్‌పై సీఎం



సమక్షంలోనే రాగి జావ తయారు చేశారు. చంద్రబాబు చిన్నారులతో కలిసి కింద కూర్చుని ఆ జావను స్వీకరించారు. ఆయన చర్య అక్కడున్న వారిని ఆకట్టుకుంది. పర్యటనలో భాగంగా పచ్చదనాన్ని ప్రోత్సహిస్తూ అంగన్‌వాడీ ప్రాంగణంలో సిబ్బందితో కలిసి మొక్క నాటారు.

### అన్నదాతలకు అండగా.. ఖాతాల్లోకి రూ.3,125 కోట్లు

ఈ పర్యటనలో ముఖ్యమంత్రి చంద్రబాబు 'అన్నదాత సుఖీభవ' కార్యక్రమంలో కూడా పాల్గొన్నారు. 2026 ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి మొదటి విడత ఆర్థిక సాయాన్ని ఆయన బటన్ నొక్కి విడుదల చేశారు. ఈ కార్యక్రమం ద్వారా రాష్ట్రంలోని 46.85 లక్షల మంది రైతుల బ్యాంకు ఖాతాల్లోకి నేరుగా రూ.3,125 కోట్లు జమ అయ్యాయి. ఈ సందర్భంగా ఆయన గ్రామంలోని రైతులతో ముఖాముఖి నిర్వహించి, ప్రకృతి వ్యవసాయం ద్వారా సాగవుతున్న పంటల వివరాలు, రైతుల అనుభవాలను అడిగి తెలుసుకోనున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే పత్తిపాటి పుల్లారావు, జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పాలనలో వెనుకబడ్డ తూర్పు భారత్- ఇప్పుడు అభివృద్ధికి ద్వారంగా మారింది

మొదటి పేజి తరువాయి

ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా వివిధ రంగాలకు సంబంధించిన సుమారు రూ.47,600 కోట్లకు పైగా విలువైన అభివృద్ధి ప్రాజెక్టులను ప్రధాని ప్రారంభించడంతో పాటు కొత్త పనులకు శంకుస్థాపనలు చేశారు. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ఒడిశా ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాఝీ కూడా కార్యక్రమంలో పాల్గొన్నారు. సభలో మాట్లాడిన ప్రధాని మోదీ, తూర్పు భారత అభివృద్ధినే దేశ అభివృద్ధికి పునాదిగా కేంద్ర ప్రభుత్వం భావిస్తోందన్నారు. అందుకే పూర్వోదయ విధానాన్ని అమలు చేస్తున్నామని చెప్పారు. గతంలో నిర్లక్ష్యానికి గురైన తూర్పు రాష్ట్రాలు ఇప్పుడు అభివృద్ధి పథంలో ముందుకు సాగుతున్నాయని పేర్కొన్నారు. ఒడిశా వేగంగా అభివృద్ధి చెందుతోందని ప్రధాని అన్నారు. రాష్ట్రంలో ఉన్న సహజ వనరులను అవకాశాలుగా మార్చే దిశగా ప్రభుత్వం పనిచేస్తోందని చెప్పారు. పెద్ద ఎత్తున పెట్టుబడులు రాష్ట్రానికి వస్తున్నాయని, కొత్త పరిశ్రమలు ఏర్పడుతున్నాయని తెలిపారు. ఉత్కర్ష్ ఒడిశా వంటి కార్యక్రమాల ద్వారా దేశీయ, విదేశీ పెట్టుబడులను ఆకర్షిస్తున్నామని పేర్కొన్నారు. ఇప్పటివరకు దాదాపు రూ.20 లక్షల కోట్ల విలువైన పెట్టుబడి ప్రతిపాదనలు రాష్ట్రానికి వచ్చాయని వెల్లడించారు.

రాష్ట్రపతికి శుభాకాంక్షలు

ఈ సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు ప్రధాని. ఒడిశా కుమార్తెగా ప్రారంభమైన ఆమె ప్రయాణం దేశ అత్యున్నత పదవికి చేరుకుందని కొనియాడారు. రాష్ట్రపతి వ్యక్తిత్వం, సేవా భావం, అంకితభావం మయూర్‌భంజ్ మాత్రమే కాకుండా మొత్తం ఒడిశా గుర్తింపును మరింత బలోపేతం చేశాయని చెప్పారు. 'ఈ రోజు రాష్ట్రపతి జన్మదినం కావడం విశేషం. ఆమె స్వగ్రామానికి వెళ్లి శుభాకాంక్షలు తెలియజేసే అవకాశం నాకు లభించింది. రాష్ట్రపతితో కలిసి పహాడ్‌పుర్ గ్రామాన్ని కూడా సందర్శించాను' అని మోదీ తెలిపారు.పహాడ్‌పుర్‌కు సోలార్ విలేజ్ గుర్తింపుపహాడ్‌పుర్ గ్రామాన్ని త్వరితగతిన సోలార్ విలేజ్ గా అభివృద్ధి చేస్తామని ప్రధాని ప్రకటించారు. గ్రామంలోని ప్రతి ఇంటికి సౌర విద్యుత్ అందించేలా చర్యలు చేపడతామని చెప్పారు. కోణార్క్ సూర్యదేవాలయానికి ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు ఉన్నట్లే, పహాడ్‌పూర్ కూడా భవిష్యత్తులో సోలార్ విలేజ్ గా ప్రత్యేక స్థానం సంపాదిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

గిరిజన యువతకు అవకాశాలు

గిరిజన సమాజ అభ్యున్నతి కేంద్ర ప్రభుత్వ ప్రాధాన్య అంశమని ప్రధాని స్పష్టం చేశారు. గిరిజన యువతకు మెరుగైన విద్య, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. దేశవ్యాప్తంగా సుమారు 500 ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలను ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ విద్యాసంస్థలు గిరిజన విద్యార్థుల భవిష్యత్తును మార్చే దిశగా పనిచేస్తున్నాయని పేర్కొన్నారు.

మయూర్‌భంజ్‌తో ప్రత్యేక అనుబంధం

మయూర్‌భంజ్ ప్రజలతో తనకు ప్రత్యేక అనుబంధం ఉందని ప్రధాని అన్నారు. ప్రజలు చూపుతున్న ప్రేమాభిమానాలే తనను పదేపదే ఈ ప్రాంతానికి రప్పిస్తున్నాయని చెప్పారు. ఒడిశాలో బీజేపీ ప్రభుత్వం రెండేళ్లు పూర్తి చేసుకున్న ఈ సందర్భంగా ప్రజల మధ్యకు రావడం తనకు ప్రత్యేక అనుభూతినిచ్చిందన్నారు.

పండుగల సందడిలో అభివృద్ధి వేడుక

ప్రస్తుతం ఒడిశా పండుగల సంబరాల్లో మునిగిపోయిందని



ప్రధాని పేర్కొన్నారు. ఇటీవల గణ్ పర్బా ఉత్సవాలు ఘనంగా జరిగాయని, ఇప్పుడు జగన్నాథుడి రథయాత్రకు ఏర్పాట్లు జోరుగా సాగుతున్నాయని చెప్పారు. మయూర్‌భంజ్‌లో జరిగే బారిపడ రథయాత్రపై కూడా ప్రజల్లో ఉత్సాహం కనిపిస్తోందన్నారు. ఈ పండుగల వాతావరణంలోనే అభివృద్ధి, ప్రజాస్వామ్య ఉత్సవం కూడా కొనసాగుతోందని వ్యాఖ్యానించారు.

రాష్ట్రపతి-ప్రధాని ప్రత్యేక పూజలు

కార్యక్రమానికి ముందు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధాని నరేంద్ర మోదీ కలిసి మయూర్‌భంజ్ జిల్లాలోని పహాడ్‌పూర్ గ్రామాన్ని సందర్శించారు. అక్కడ గిరిజనుల పవిత్ర ఆరాధనా స్థలాలైన సంతాలి జాహిరా, హో జాహిరా వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేశ శ్రేయస్సు, ప్రజల సుఖసంతోషాల కోసం ప్రార్థనలు చేశారు. ఒడిశాలో మౌలిక సదుపాయాలు, పరిశ్రమలు, విద్య, శక్తి రంగాల అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉందని ప్రధాని మరోసారి స్పష్టం చేశారు. తూర్పు భారత అభివృద్ధే దేశ భవిష్యత్తుకు కీలకమని పేర్కొంటూ, ఒడిశా ఆ మార్పుకు కేంద్రబిందువుగా మారుతోందని అన్నారు.

# వీబీజీ రామ్‌జీ చట్టంపై కేంద్రానికి మంత్రి సీతక్క లేఖ

మొదటి పేజి తరువాయి

పనిదినాల ఆధారంగానే నిధుల కేటాయింపు జరగాలి..

రాష్ట్రాన్ని ఒకే యూనిట్‌గా చూడకుండా గ్రామస్థాయి ఉపాధి అవసరాలను పరిగణనలోకి తీసుకోవాలని మంత్రి సీతక్క సూచించారు. ఆదిలాబాద్, ములుగు, కుమురంభీం, ఆసిఫాబాద్ వంటి వెనుకబడ్డ ప్రాంతాల అవసరాలు విస్మరించొద్దని అన్నారు. గ్రామ పంచాయతీల్లో నమోదైన వాస్తవ పనిదినాల ఆధారంగానే నిధుల కేటాయింపు జరగాలని సూచించారు. నిధుల పంపిణీ విషయంలో కేంద్రం ఏకపక్ష నిర్ణయాలు తీసుకోవద్దని చెప్పుకొచ్చారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని వీబీజీ రామ్‌జీ పరిధిలో అనుమతించాలని కోరారు. గృహ నిర్మాణ లబ్ధిదారులకు గతంలోలాగే 90 రోజుల ఉపాధి కల్పించాలని డిమాండ్



చేశారు. వ్యక్తిగత భూ అభివృద్ధి పనులను తొలగిస్తే చిన్న రైతులకు నష్టమని చెప్పారు.

### జీవనోపాధి పనులను కొనసాగించాలి..

ఎస్సీ, ఎస్టీ, చిన్న సన్నకారు రైతులకు ఉపయోగపడే జీవనోపాధి పనులను కొనసాగించాలని మంత్రి సీతక్క సూచించారు. వరదలతో దెబ్బతిన్న భూముల పునరుద్ధరణ, న్యూట్రి గార్డెన్లు, వెదురు తోటలకు అనుమతి ఇవ్వాలని కోరారు. 60 రోజుల తప్పనిసరి ఉపాధి విరామం గ్రామీణ పేదల ఆదాయాన్ని దెబ్బతీస్తుందని అన్నారు. ఆదివాసీ గిరిజన ప్రాంతాలు, నీటి ఎద్దడి ప్రాంతాలకు 60 రోజుల నిషేధం నుంచి మినహాయింపు ఇవ్వాలని సూచించారు. వ్యవసాయ అనుబంధ పనులకు ఏడాది పొడవునా ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. మొక్కల పెంపకం, అటవీకరణ కార్యక్రమాలకు ఉపాధి విరామం వర్తింపజేయొద్దని అన్నారు. దళితులు, గిరిజనులు, భూమిలేని కుటుంబాల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని చట్టంలో మార్పులు చేయాలని మంత్రి సీతక్క సూచించారు.

# భయపెట్టే పాలనకు ముగింపు పలకాలి

మొదటి పేజి తరువాయి




పోలీసులు రహస్యంగా దహనం చేశారన్న ఆరోపణలు కావచ్చు.. పోలీసుల వేధింపులు భరించలేక సెల్ఫీ వీడియోలో ఆరోపణలు చేసి క్రాంతి కుమార్ ఆత్మహత్య చేసుకోవడం కావచ్చు.. ఆంధ్రప్రదేశ్‌లో చోటుచేసుకున్న ఇలాంటి వరుస ఘటనలు ఒక్కో విషాద సంఘటన మాత్రమే కాదు.. టీడీపీ కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న రెడ్ బుక్ పాలన పెంచిపోషించిన ప్రమాదకర సంస్కృతికి ఇవి ఫలితాలు. ప్రజలు ఒక ప్రశ్న అడుగుతున్నారు. పోలీసులు భారత రాజ్యాంగం ప్రకారం పనిచేస్తున్నారా? లేక చంద్రబాబు నాయుడి రెడ్ బుక్ ప్రకారమా? న్యాయం కాదు.. భయమే పోలీసింగ్‌కు చిహ్నంగా మారుతోంది. రెడ్ బుక్ ప్రకటించిన రోజు నుంచే, పోలీసుల ద్వారా రాజకీయ కక్షసాధింపును ప్రోత్సహిస్తే, పోలీసులు చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకునే పరిస్థితి వస్తుందని, సంస్థలు కలుషితం అవుతాయని, పోలీసు వ్యవస్థలోని కొన్ని వర్గాలు చట్టాలు, నిబంధనలు, రాజ్యాంగ పరిరక్షణలను దాటి వ్యవహరించే ధైర్యం తెచ్చుకుంటాయని వైఎస్సార్‌సీపీ హెచ్చరించింది. ఆ హెచ్చరిక ఇప్పుడు బాధాకరమైన నిజంగా మారింది. మొదట రాజకీయ ప్రత్యర్థులను లక్ష్యంగా చేసుకున్నారు. ఆ తర్వాత సోషల్ మీడియా కార్యకర్తలు లక్ష్యంగా మారారు. తర్వాత జర్నలిస్టులు, మేధావులు, భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేసిన వారు లక్ష్యంగా మారారు" అని తెలిపారు.

### ఈ ధోరణి మరో రూపు తీసుకుంది..

రాజకీయ వేధింపులతో మొదలైన ఈ ధోరణి ఇప్పుడు అదుపు లేని పోలీసింగ్‌గా మారిందని వైఎస్ జగన్ చెప్పారు. "సాధారణ ప్రజలు కూడా బెదిరింపులు, వేధింపులు, అధికార దుర్వినియోగానికి బలవుతున్నారు. సాయికృష్ణ ఘటన ఆంధ్రప్రదేశ్ మనస్సాక్షిని కదిలించింది. తన కుమారుడి మృతదేహాన్ని ఇవ్వలేకపోతే కనీసం అతని చితాభస్మమైనా ఇవ్వాలని ఒక తల్లి ఇంకా వేడుకుంటోంది. రాష్ట్ర చరిత్రలో ఇంత భయానక పరిస్థితి ఎప్పుడైనా చోటుచేసుకుందా? క్రాంతి కుమార్ ఘటన కూడా అంతే కలచివేస్తోంది. ఆత్మహత్యకు ముందు ఆయన సెల్ఫీ వీడియోలో పోలీసుల వేధింపులపై బహిరంగంగా ఆరోపణలు చేశారు. సంబంధిత అధికారుల పేర్లను కూడా ప్రస్తావించారు. తునిలో తిరుపతమ్మ పోలీసుల వేధింపులపై సెల్ఫీ వీడియో తీసుకుని ఆత్మహత్య చేసుకుంది. శ్రీకాకుళం జిల్లాకు చెందిన కలావతి కూడా పోలీసుల వేధింపులు భరించలేక ఆత్మహత్య చేసుకుంది. కర్నూలు జిల్లాలో దళిత మహిళ గంగమ్మను విచారణ సమయంలో పోలీసులు హింసించడంతో ఆమె మరణించిందన్న ఆరోపణలు వచ్చాయి. తర్వాత ఆమెను రహస్యంగా ఖననం చేశారని, ఘటనపై న్యాయ విచారణ జరపాలని కుటుంబ సభ్యులు కోరుతున్నారు" అని అన్నారు.

### మళ్లీ మళ్లీ జరిగితే అవి యాదృచ్ఛికాలు కాదు

ఇలాంటి ఘటనలు మళ్లీ మళ్లీ జరిగితే అవి యాదృచ్ఛికాలు కాదని, ఆందోళన కలిగించే ధోరణికి అవి నిదర్శనంగా మారతాయని వైఎస్ జగన్ చెప్పారు. "ఇదే సమయంలో పోలీసులు అతిగా వ్యవహరించడం నిత్యకృత్యంగా మారింది. కోడి లేదా మేకను కోశారన్న చిన్న ఆరోపణలకే ప్రతిపక్ష కార్యకర్తలను ప్రజల ఎదుట అవమానించి రోడ్లపై ఊరేగిస్తున్నారు. నైతిక పోలీసింగ్ పేరుతో అధికారులు న్యాయమూర్తి, తీర్పు చెప్పేవారు, శిక్ష అమలు చేసేవారు అన్నీ తామేనన్నట్లు వ్యవహరిస్తున్నారు. అయితే వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు ఫిర్యాదులు ఇచ్చినా పోలీసులు కేసులు నమోదు చేయడం లేదు. లేక నిర్లక్ష్యంగా పక్కన పెడుతున్నారు. ఈ స్పష్టమైన ద్వంద్వ వైఖరి పోలీసు శాఖపై ప్రజల విశ్వాసాన్ని తీవ్రంగా దెబ్బతీసింది. జవాబుదారీతనం లేకుండాపోయింది. రాష్ట్ర డీజీపీ, హోంమంత్రి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దీనికి బాధ్యత వహించకుండా తప్పించుకోలేరు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ప్రకారం పాలన జరిగే ఆంధ్రప్రదేశ్ ప్రజలకు కావాలి. రెడ్ బుక్ పాలన కాదు. పోలీసుల బాధ్యత ప్రజల హక్కులను కాపాడటం, చట్టాన్ని అమలు చేయటం, న్యాయం నిలబెట్టటం. రాజకీయ కక్షసాధింపునకు సాధనాలుగా మారటం కాదు. భయం న్యాయాన్ని భర్తీ చేస్తే, అధికారం చట్టాన్ని భర్తీ చేస్తే, ప్రజాస్వామ్యమే బలైపోతుంది" అని వైఎస్ జగన్ మండిపడ్డారు.

# పాడి రైతుకు భరోసా

- 27 లక్షల మంది విద్యార్థులకు 'విజయ' పాలు-

లాభసాటిగా తెలంగాణ పాడి పరిశ్రమ

- డిప్యూటీ సీం భట్టి విక్రమార్క

హైదరాబాద్, జూన్ 20 : రాష్ట్రంలో పాడి పరిశ్రమ మీద ఆధారపడి జీనం సాగిస్తున్న రైతులను ఆదుకోవడంతోపాటు విజయ డెయిరీని ఆర్థికంగా బోపేతం చేసేందుకు ప్రజాప్రభుత్వం అవసరమైన చర్యలు తీసుకుంటున్నదని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. రాష్ట్రంలోని పాడిపరిశ్రమను ఆదుకునేందుకు, పాల ఉత్పత్తులపై ఆధారపడిన వారి జీవితాలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు ప్రజాప్రభుత్వం కృత నిశ్చయంతో పనిచేస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పిన మాటను ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలకు విజయ డెయిరీ నుంచి పాలను సరఫరా చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీనికి సంబంధించి సాధ్యాసాధ్యాలపై ఉప ముఖ్యమంత్రి నేతృత్వంలో ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం సచివాలయంలో శనివారం జరిగింది. సమావేశంలో పశు సంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి కూడా పాల్గొన్నారు. రాష్ట్రంలో పాల వినియోగం, సేకరణ, రైతులకు చెల్లించాల్సిన బిల్లులపై లోతైన చర్చ జరిగింది. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న పాల వినియోగం, కొత్తగా ప్రభుత్వం



ప్రకటించిన మేరకు వివిధ పాఠశాలల్లో చదువుకుంటున్న 27 లక్షల మంది విద్యార్థులకు పాలను అందించే అంశంపై అధికారులతో చర్చించారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో మొత్తం పాల ఉత్పత్తికి సంబంధించి ఖచ్చితమైన లెక్కలు తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి పాలిచ్చే పశువుల అసలు సంఖ్యను గుర్తించాలని ఆదేశించారు. వాస్తవ పాల ఉత్పత్తిపై సమగ్ర నివేదికను తదుపరి సమావేశంలో ఇవ్వాలని సంబంధిత అధికారులకు డిప్యూటీ సీఎం ఆదేశించారు. రైతుల నుంచి సేకరించే పాల ధరపై స్పష్టమైన విధానం ఉండాలన్నారు. రైతులకు బకాయిలు లేకుండా ఎప్పటికప్పుడు బిల్లులు చెల్లించాలన్నారు. పాఠశాలలకు సరఫరా చేసే పాలకు సంబంధించిన బిల్లులను సంక్షేమ శాఖలు నేరుగా ఆయా విభాగాలకే బదిలీ చేయాలని చెప్పారు. దీనివల్ల రైతులకు ఎలాంటి బకాయిలు ఉండవని చెప్పారు. పాడి రైతులకు సమయానికి డబ్బులు చెల్లిస్తే వారి కుటుంబం ఆర్థికంగా బలోపేతం అవుతుంది.. డెయిరీకి నమ్మకంతో పాలు పోస్తారని అన్నారు. రాష్ట్రంలో పాడి పరిశ్రమను లాభసాటిగా మార్చేందుకు, పాల ఉత్పత్తులను గణనీయంగా పెంచేందుకు ఆధునిక పద్ధతులను అనుసరించాలని సూచించారు. రైతులకు వ్యవసాయం పైనేకాక పాడి పరిశ్రమ ద్వారా అదనపు జీవనోపాధి కల్పించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని భట్టి ఆదేశించారు.

### పసిడితో పోటీ పడుతున్న పచ్చ మిర్చి..

# వీటిని దేనికి వాడుతారు..




అంతర్జాతీయ మార్కెట్లో మన మిర్చి ఘాటుకు ఫుల్ డిమాండ్ పెరిగింది. గత ఏడాది ధరలు లేక దిగులుతో పట్టుకున్న రైతులు ఈసారి రికార్డులు సృష్టిస్తున్న ధరలు చూసి హమ్మయ్య అని ఊపిరి పీల్చుకుంటున్నారు. ముఖ్యంగా ఎల్లో మిర్చి ధరలు పసిడితో పోటీ పడుతున్నాయి. అసలు పచ్చ మిర్చికి ఎందుకంత డిమాండ్. ఆ మిర్చిని ఎక్కడికి ఎగుమతి చేస్తారో తెలుసుకుందాం పదండి. వరంగల్ లోని ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డుకు మిర్చి అమ్మకానికి పోటెత్తుతుంది. ఎర్ర బంగారం బస్తాల మధ్య అక్కడక్కడ పచ్చ మిర్చి ధగధగ మెరిసి పోతుంది. పచ్చ మిర్చి ధరలు కూడా తళుక్కుమంటున్నాయి.. ప్రస్తుతం ఎర్ర బంగారానికి ఆరంభంలో మార్కెట్ ధరలు ఆహా ఓహో అనిపిస్తున్నాయి. పూర్తిగా మిర్చి చేతికి వచ్చిన తర్వాత ధరలు మురిపిస్తాయో.. రైతులకు కన్నీళ్లు కురిపిస్తాయో ఏమో కానీ ఇప్పుడు మాత్రం రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.ప్రస్తుతం వరంగల్ ఎనుమాముల మార్కెట్ యార్డులో వండర్ హార్ట్ రకం మిర్చి క్వింటా రూ. 26,200/-, తేజా క్వింటా రూ.22,000, దీపికా రకం మిర్చి క్వింటాకు రూ 26,200, ఖా 341రకం మిర్చి క్వింటాకు 25,500 రూపాయలు ధర పలుకుతుంది. ముఖ్యంగా ఎల్లో మిర్చి ధరలు పైపైకి ఎగబాకుతున్నాయి. ప్రస్తుతం క్వింటా ఎల్లో మిర్చి రూ.44,000 రూపాయలు పలుకుతుంది. 20వ తేదీ మంగళవారం క్వింటా ఎల్లోమిర్చి 42,500 తెలపలికింది. ఈరోజు అదే ఎల్లో మిర్చి క్వింటా 44వేల రూపాయల రికార్డు ధర నమోదు కావడంతో రైతుల ఆనందం వ్యక్తం చేస్తున్నారు.అయితే ఎల్లోమిర్చికి ఇలా రికార్డు ధరలు రావడం ఇదే ప్రథమం. అంతర్జాతీయ మార్కెట్లో ఎల్లోమిర్చికి ఎక్కువగా డిమాండ్ ఉండడం వల్లే ఇలా ధరలు పెరుగుతున్నాయని వ్యాపారులు అంటున్నారు. ఈ మిర్చిని చైనా, మలేషియా, సింగపూర్, థాయిలాండ్ దేశాలకు ఎగుమతి చేస్తుంటారు. ఎల్లో రంగు మిర్చిని ఎక్కువగా పెప్పర్ ఐటమ్ గా ఉపయోగిస్తుంటారు. కలర్స్ తయారీ, మెడిసిన్, కాస్మోటిక్ తయారి, చిప్స్ పైన పెప్పర్ గా ఉపయోగిస్తుంటారు.అయితే సాధారణ మిర్చితో పోల్చితే ఎల్లో మిర్చి పంట దిగుబడి కొంత తక్కువగా వస్తుంది కాబట్టి సాగు విస్తీర్ణం కూడా చాలా తక్కువగా ఉంటుంది.. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పదివేల ఎకరాల మేర ఈ మిర్చి సాగు జరుగుతుంది.. ఎల్లో మిర్చికి ఎందుకంత డిమాండ్.. ఈ మిర్చికి రికార్డు స్థాయి ధరలు చెల్లిస్తున్న వ్యాపారులు అంటున్నారు.ఈ ఏడాది దేశవ్యాప్తంగా మిర్చి సాగు విస్తీర్ణం తగ్గడమే ధరల పెరుగుదలకు కారణమని వ్యాపారులు అంటున్నారు. అంతర్జాతీయ మార్కెట్లో మన దగ్గర సాగుచేసే మిర్చికి ప్రస్తుతం డిమాండ్ పెరగడం వల్ల ధరలకు రెక్కలొచ్చాయని మార్కెట్ యార్డ్ అధికారులు అంటున్నారు.ఈ ధరలు మరింత పెరగవచ్చు అంటున్న ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఉన్నతశ్రేణి కార్యదర్శి మల్లేష్ అంటున్నారు

## అత్యంత చవక ధరకే మెడిసిన్స్.. ఏకంగా 80 శాతండిస్కౌంట్.. యాప్ తీసుకొచ్చిన కేంద్రం..



కేంద్ర ప్రభుత్వం దేశ ప్రజలకు ఉపయోగపడేలా జన ఔషధి కేంద్రాలను అందుబాటులోకి తెచ్చిన విషయం తెలిసిందేప. ఈ షాపుల ద్వారా 50 శాతం కంటే తక్కువ ధరకే నాణ్యమైన మెడిసిన్స్ అందిస్తోంది. ఈ షాపులు ఎక్కడెక్కడ ఉన్నాయో సులువుగా తెలుసుకోవచ్చు. అదెలానో ఇప్పుడు చూద్దాం. దేశంలో వైద్య ఖర్చులు భారీగా పెరుగుతున్నాయి. మెడిసిన్స్, ఇతర వైద్య ఔషధ ఉత్పత్తుల ధరలు సామాన్యులకు అందనంత ఎత్తుకి చేరుకుంటున్నాయి. ఇక బ్రాండెడ్ మెడిసిన్స్ ధరలు గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. వీటి ధరలు ఎక్కువగా ఉండటంతో సామాన్యులు కొనులేని పరిస్థితి నెలకొంది. వీటికి ప్రత్యామ్నాయంగా సామాన్య ప్రజలకు తక్కువ ధరకే మెడిసిన్స్ అందుబాటులోకి తీసుకురావాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం జనరిక్ మందులను అందిస్తోంది.

**జన ఔషధి కేంద్రాలు**

కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా జన ఔషధి కేంద్రాలను అన్ని నగరాలు, పట్టణాల్లో ప్రవేశపెట్టింది. ఈ కేంద్రాల ద్వారా ప్రజలకు అతి తక్కువ ధరకే మెడిసిన్స్ అందిస్తోంది. అంతేకాకుండా ఇక్కడ అనేక ఆఫర్లు కూడా ప్రవేశపెడుతున్నారు. బయటి షాపులతో పోలిస్తే ఈ జన ఔషధీ కేంద్రాల్లో అతి తక్కువ ధరకు మందులు కొనుగోలు చేసే అవకాశం లభించింది. దేశవ్యాప్తంగా వీటికి ప్రజల నుంచి ఆదరణ పెరుగుతున్న క్రమంలో కేంద్రం జన ఔషధీ సుగమ్ యాప్?ను లాంచ్ చేసింది. ఈ యాప్ ద్వారా జన ఔషధీ కేంద్రం మీ సమీపంలో ఎక్కడ ఉందో సులువుగా గుర్తించవచ్చు. ఈ కేంద్రాలు ఎక్కడ ఉంటాయో తెలియక ప్రజలు అవకాశాన్ని ఉపయోగించుకోలేకపోతున్నారు. దీంతో మొబైల్ అప్లికేషన్స్ ద్వారా ఈ షాపులు ఎక్కడెక్కడ ఉన్నాయో గుర్తించి అక్కడికి వెళ్లి మెడిసిన్స్ కొనుగోలు చేయొచ్చు.

**యాప్?ను ఎలా ఉపయోగించాలంటే..?**

-గూగుల్ ప్లే స్టోర్?లోకి వెళ్లండి -జన ఔషధి సుగమ్ అని టైప్ చేసి సెర్చ్ చేయండి -యాప్?ను డౌన్?లోడ్ చేసుకోండి -మీ వివరాలు ఇచ్చి లాగిన్ అవ్వండి -మీ లొకేషన్ యాక్సెస్ ఇవ్వండి -సమీప స్టోర్?ను గుర్తించండి అనే ఆప్షన్?ను ఎంచుకోండి -మీ సమీపంలోని జన ఔషధి స్టోర్స్ మీకు యాప్?లో కనిపిస్తాయి -షాపుల అడ్రస్, గూగుల్ మ్యాప్ లొకేషన్ కనిపిస్తుంది -గూగుల్ మ్యాప్ ఆధారంగా మీరు అక్కడికి వెళ్లి జనరిక్ మందులను తక్కువ ధరకు కొనుగోలు చేయవచ్చు

**2018లో ప్రారంభం**

ప్రధానమంత్రి భారతీయ జన ఔషధి ప్రయోజన పథకం కింద ఈ జన ఔషధి కేంద్రాలను ప్రభుత్వం ప్రారంభించింది. బ్రాండెడ్ మందుల కంటే 50 నుంచి 80 శాతం తక్కువతో ఇక్కడ నాణ్యమైన మెడిసిన్స్ దొరుకుతాయి. 2018లో వీటిని భారత ప్రభుత్వం వీటిని ప్రారంభించగా.. ప్రస్తుతం దేశంలో 16 వేలకుపైగా జన ఔషధి కేంద్రాలు అందుబాటులో ఉన్నాయి. ప్రస్తుతం 2047 మందులను వీటిల్లో విక్రయిస్తున్నారు. అలాగే శస్త్రచికిత్సకు అవసరమయ్యే 300 వస్తువులను కూడా విక్రయిస్తున్నారు. ఆగస్టు 2019లో జన ఔషధి యాప్?ను తీసుకొచ్చారు. ఈ యాప్?లో దుకాణాల సమాచారాన్ని తెలుసుకోవచ్చు.

## భారతదేశానికి వెండి ఎక్కడి నుంచి వస్తుంది? ధర పెరగడానికి ప్రధాన కారణం ఇదే!




భారతదేశం వెండిని ఉత్పత్తి చేస్తుంది. కానీ దేశీయ వినియోగం ఎక్కువగా ఉండటం వల్ల అనేక దేశాల నుండి వెండిని కూడా దిగుమతి చేసుకుంటుంది. భారతదేశం మెక్సికో, పెరూ, రష్యా, చైనా వంటి దేశాల నుండి పెద్ద ఎత్తున వెండిని దిగుమతి..వెండి ధరలు కొత్త రికార్డులు సృష్టించాయి. సోమవారం మొదటిసారిగా మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ (వీజశ)లో వెండి ధర కిలోగ్రాముకు రూ. 3 లక్షలు దాటింది. దీని ధరలు ఆకాశాన్ని అంటుతున్న స్థాయికి చేరుకుంటున్నాయి. ఆభరణాల కంటే వెండి సాపేక్షంగా తక్కువ ప్రజాదరణ పొందిందని భావిస్తుంటారు. వెండి ప్రతిరోజూ కొత్త రికార్డులను ఎందుకు సృష్టిస్తుందో తెలుసుకుందాం. దీని వెనుక అసలు కారణం ఏమిటి? నేడు వెండి ఎక్కడ నుంచి వస్తుంది? డిమాండ్ అకస్మాత్తుగా ఎందుకు పెరిగింది? భారతదేశంలో వెండి వనరులు ఎక్కడ ఉన్నాయి? గణాంకాల ప్రకారం.. గత ఐదు సంవత్సరాలలో దేశం దాదాపు 33,000 టన్నుల వెండిని వినియోగించింది. ఇందులో ఆభరణాలు, నాణేలు, పారిశ్రామిక సామాగ్రి ఉన్నాయి. పారిశ్రామిక డిమాండ్ పెరగడంతో పెట్టుబడిదారులు కూడా వెండి వైపు ఆకర్షితులవుతున్నారు. అందువల్ల వెండి ధర మరింత పెరిగే అవకాశం డిమాండ్ అకస్మాత్తుగా ఎందుకు పెరిగింది? డిమాండ్?లో ఊహించని పెరుగుదల కారణంగా ధర పెరగడానికి ఇవే కారణాలు.

### పుట్టగొడుగుల్లా ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు..

# ప్రజారోగ్యంతో చెలగాటమా?

## నిబంధనలు గాలికి.. తనిఖీలు శూన్యం.. లైసెన్సులు ఉన్నాయా లేదా?!




ఒకప్పుడు కేవలం నగరాలు, పట్టణాలకే పరిమితమైన ఫాస్ట్ ఫుడ్ సంస్కృతి, ఇప్పుడు పల్లెటూళ్లకూ పాకింది. గ్రామాల్లోని ప్రతి వీధి చివర, ప్రతి కూడలిలోనూ మిర్చి బజ్జీలు, పానీపూరి బండ్లు,నూడిల్స్ సెంటర్లు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి. రంగురంగుల లైట్లు, ఘుమఘుమలాడే వాసనలతో యువతను, చిన్న పిల్లలను ఇట్టే ఆకర్షిస్తున్నాయి. అయితే,ఈ నోరూరించే రుచుల వెనుక ప్రాణాంతకమైన ఆరోగ్య రహస్యాలు దాగి ఉన్నాయనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. వ్యాపారమే పరమావధిగా సాగుతున్న ఈ కేంద్రాల్లో ఆహార భద్రత, నాణ్యత పూర్తిగా మృగ్యమయ్యాయి.

**రుచి వెనుక 'విషం'.. మళ్లీ మళ్లీ కాచిన నూనెలే శాపం!**

వినియోగదారులను ఆకట్టుకోవడానికి కొందరు వ్యాపారులు పరిమితికి మించి రసాయనాలు, కృత్రిమ రంగులు (సింథటిక్ కలర్స్), టేస్టింగ్ సాల్ట్ (అజినోమోటో) విచ్చలవిడిగా వాడుతున్నారు. సమోసాలు, బజ్జీలు వేయించడానికి ఒకే నూనెను పదే పదే మరిగిస్తున్నారు. ఇది అత్యంత ప్రమాదకరమైన 'ట్రాన్స్ ఫ్యాట్స్'గా మారి క్యాన్సర్ లాంటి వ్యాధులకు కారణమవుతుందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. పానీపూరి తయారీకి వాడే నీరు, చట్నీల విషయంలో పరిశుభ్రత అస్సలు కనిపించడం లేదు. ఈగలు వాలుతున్నా, దుమ్ము పడుతున్నా పట్టించుకునే నాథుడే లేదు.

**లైసెన్సులు ఉన్నాయా? తనిఖీ చేసే అధికారులు ఎక్కడ?**

ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (FSSAI) నిబంధనల ప్రకారం.చిన్న బండ్ల వ్యాపారులైనా సరే కచ్చితంగా రిజిస్ట్రేషన్ లేదా లైసెన్స్ కలిగి ఉండాలి. కానీ, క్షేత్రస్థాయిలో పరిశీలిస్తే వందల సంఖ్యలో ఉన్న ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో కేవలం వేళ్లమీద లెక్కించదగిన వాటికే లైసెన్సులు ఉన్నాయనే ఆరోపణలు వస్తున్నాయి. "ఆహార భద్రత అధికారులు కేవలం పెద్ద పెద్ద హోటళ్లు, రెస్టారెంట్లపైనే దృష్టి పెడుతున్నారు తప్ప, రోడ్ల పక్కన సాగే ఈ వ్యాపారాలను పట్టించుకోవడం లేదు. కనీసం తాగునీరు, వాడుతున్న నూనెల నాణ్యతను కూడా ఎవరూ పరీక్షించడం లేదు" అని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**కొనితెచ్చుకుంటున్న రోగాలు..**

ఇలాంటి జంక్ ఫుడ్‌ను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల ప్రజలు, ముఖ్యంగా చిన్న పిల్లలు రకరకాల ఆరోగ్య సమస్యల బారిన పడుతున్నారు. తక్షణ సమస్యలు: ఫుడ్ పాయిజనింగ్, విరేచనాలు, గ్యాస్ట్రిక్, జీర్ణక్రియ సమస్యలు, టైఫాయిడ్.చిన్న వయసులోనే ఊబకాయం, మధుమేహం (డయాబెటిస్), రక్తపోటు (బీపీ) మరియు గుండె సంబంధిత వ్యాధులు. తక్షణ చర్యలు అవసరం! ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ఇలాంటి నకిలీ, కల్తీ, అపరిశుభ్ర కేంద్రాలపై ఆహార భద్రత అధికారులు తక్షణమే స్పందించాలి. ప్రతి సెంటర్‌ను క్షుణ్ణంగా తనిఖీ చేసి, ఫుడ్ లైసెన్స్ లేని వాటిపై, నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠినమైన జరిమానాలు, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు ముక్తకంఠంతో డిమాండ్ చేస్తున్నారు. కేవలం నోటి రుచి కోసం చూసి, ఆరోగ్యాన్ని గుల్ల చేసుకోవద్దని వైద్య నిపుణులు కూడా హెచ్చరిస్తున్నారు.

# దేశంలో పెద్ద మార్పులు తెచ్చిన సాధారణ బడ్జెట్?లు ఇవే..!










భారతదేశంలో కేంద్ర బడ్జెట్ కేవలం ఆర్థిక పత్రం కాదు.. దేశ వృద్ధికి దిశానిర్దేశం చేసే బ్లూప్రింట్. మనం కొత్త బడ్జెట్ వైపు అడుగులు వేస్తున్నప్పుడు భారతదేశ ఆర్థిక వ్యవస్థపై ఏ బడ్జెట్?లు అత్యధిక ప్రభావాన్ని చూపాయో అర్థం చేసుకోవడం ముఖ్యం. స్వాతంత్ర్యం నుండి ఇప్పటి వరకు నేడు భారతదేశాన్ని మార్చిన 10 బడ్జెట్?ల గురించి తెలుసుకుందాం..

నవంబర్ 26 1947న, ఆర్.కె. షణ్ముఖం చెట్టి భారతదేశపు మొదటి బడ్జెట్?ను సమర్పించారు. ఆదాయం రూ.171.15 కోట్లు, వ్యయం రూ.194.39 కోట్లుగా అంచనా వేశారు. భారత విభజన, హింస, శరణార్థుల సంక్షోభం కారణంగా, రక్షణ వ్యయం రూ.93 కోట్లుగా నిర్ణయించారు. ఈ బడ్జెట్ స్వతంత్ర భారతదేశపు మొదటి ఆర్థిక ప్రణాళికకు ఆధారం.

1 / 6

1957-58 ఆర్థిక సంవత్సరంలో టి.టి. కృష్ణమాచారి మొదట సంపద పన్నును ప్రవేశపెట్టారు. రూ.5 లక్షలకు పైగా ఆస్తులు ఉన్నవారిపై ఈ పన్ను విధించారు. ధనిక-పేద అసమానతను తగ్గించడం, అభివృద్ధికి నిధులను సేకరించడం దీని ఉద్దేశ్యం. అయితే దీనిపై అప్పట్లో విమర్శలు కూడా వచ్చాయి.

2 / 6

1973-74 ఆర్థిక సంవత్సరం బడ్జెట్?ను "బ్లాక్ బడ్జెట్" అని పిలిచారు. ఎందుకంటే వై.బి. చవాన్ రూ.550 కోట్ల భారీ లోటును అంచనా వేశారు. ఆ సమయంలో చమురు సంక్షోభం, కరువు అనే రెట్టింపు దెబ్బకు బడ్జెట్ దెబ్బతింది. బ్యాంకు జాతీయాకరణ, సబ్సిడీలు వంటి చర్యలకు బడ్జెట్ నిధులు సమకూర్చింది. అందువల్ల ఆర్థిక ఒత్తిడి, లోటుకు చిహ్నంగా పరిగణించారు.

3 / 6

1986-87 బడ్జెట్?లో వ్యా. సింగ్ మీణవాూ (వీశీఃఱటఅవం ఋశ్రీబవ ూాఎఎవఎ ఖఇఞ)ను అమలు చేశారు. ఇది పన్ను క్రెడిట్?లను అందిస్తుంది. పన్ను ఎగవేతను అరికట్టడానికి కఠినమైన దాడులు ప్రారంభం అయ్యాయి. ఇక 1991-92 బడ్జెట్?ను డాక్టర్ మన్మోహన్ సింగ్ సమర్పించారు. దీనిని ఆర్థిక సంక్షోభం మధ్య సమర్పించారు. విదేశీ మారకద్రవ్యాన్ని ఆదా చేయడానికి, ప్రభుత్వం రూపాయి విలువను 18% నుంచి 19%కి తగ్గించింది. దిగుమతి సుంకాలను 220% నుండి 150%కి తగ్గించింది. లైసెన్స్ రాజ్?ను రద్దు చేసింది. లైసెన్స్ రాజ్ అంటే 1947 స్వాతంత్ర్యం నుండి 1991 ఆర్థిక సంస్కరణల వరకు భారతదేశంలో వ్యాపార కార్యకలాపాలను నియంత్రించిన కఠినమైన ప్రభుత్వ నియమాలు, నిబంధనలు, అధికారిక విధానాల వ్యవస్థ.

4 / 6

1997-98 బడ్జెట్?లో పి.చిదంబరం వ్యక్తులు, కంపెనీలపై పన్ను భారాన్ని తగ్గించారు. గరిష్ట వ్యక్తిగత పన్నును 40% నుండి 30%కి తగ్గించారు. కార్పొరేట్ పన్నును 35%కి తగ్గించారు. ఇది పెట్టుబడిని పెంచింది. అలాగే సానుకూల ఆర్థిక వాతావరణాన్ని సృష్టించింది. దీనిని "డ్రీమ్ బడ్జెట్" అని పిలుస్తారు. అలాగే యశ్వంత్ సిన్హా 2000-01 బడ్జెట్?ను సమర్పించారు. ఆయన కంప్యూటర్ సుంకాన్ని సగానికి తగ్గించారు. 2009 వరకు ఐటీ ఎగుమతులను ఆదాయపు పన్ను రహితంగా చేశారు. అలాగే ఈ-కామర్స్?ను ప్రోత్సహించారు. భారతదేశాన్ని ఐటీ హబ్?గా మార్చడంలో, డిజిటల్ ఆర్థిక వ్యవస్థకు విత్తనాలు నాటడంలో ఈ బడ్జెట్ కీలకమైనదిగా నిరూపితమైంది.

5 / 6

2003-04 బడ్జెట్?లో ఆర్థిక మంత్రి జస్వంత్ సింగ్ రూ.75,000 కోట్ల భారీ కేటాయింపులు చేశారు. రహదారి, గ్రామీణ రోడ్లు, పట్టణ అభివృద్ధి పథకాలపై దృష్టి సాధించారు. ఈ బడ్జెట్ కనెక్టివిటీ, మౌలిక సదుపాయాలను వేగవంతం చేయడంలో ఒక మైలురాయిగా మారింది. 2017-18లో అరుణ్ జైట్లీ 92 సంవత్సరాల తర్వాత రైల్వే బడ్జెట్?ను విలీనం చేశారు. నిర్ణయం తీసుకోవడాన్ని వేగవంతం చేశారు. బడ్జెట్?లో +ూలో మార్పు, గృహనిర్మాణం, 50 మిలియన్ల పేద కుటుంబాలకు ఆరోగ్య పథకం ఉన్నాయి. ఇది పరిపాలనా సంస్కరణల వైపు ఒక ప్రధాన అడుగు. 2020-21 బడ్జెట్?ను ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ 2 గంటల 42 నిమిషాల పాటు ప్రసంగం చేసి రికార్డు సృష్టించారు. ఇందులో కొత్త మినహాయింపు లేని పన్ను విధానం, వివాద్ సే విశ్వాస్ వివాద పరిష్కారం, రూ.1.34 లక్షల కోట్ల ఆత్మనిర్భర్ భారత్ ప్యాకేజీ ఉన్నాయి. జూ౦×ఐ-19 నుండి ఆర్థిక వ్యవస్థను ఆదుకోవడం దీని ఉద్దేశ్యం.

## కేవలం ఒక నెలలోనే లక్షకుపైగా పెరిగిన వెండి..

# 14 నెలల్లో ఎంత పెరిగిందో తెలుసా?




వెండి ధర పరుగులు పెడుతోంది. సోమవారం వెండి ధర 3 లక్షల రూపాయల మార్కును దాటింది. మంగళవారం ఇది వీజశలో 7,000 రూపాయలకు పైగా పెరిగింది. ఈ పెరుగుదలతో కిలో వెండి ధర 3.17 లక్షల రూపాయలను దాటింది.. Silver Price: వెండి ధర భారీగా పెరుగుతోంది. గత రెండు ట్రేడింగ్ రోజుల్లో దాదాపు 30,000 రూపాయలు పెరిగింది. సోమవారం ఇది3 లక్షల రూపాయల మార్కును దాటింది. మంగళవారం ఇది వీజశలో 7,000 రూపాయలకు పైగా పెరిగింది. ఈ పెరుగుదలతో కిలో వెండి ధర 3.17 లక్షల రూపాయలను దాటింది. గత సంవత్సరం అంటే 2025లో ఇది దాదాపు 170% పెరిగింది. ఇది 2 లక్షల రూపాయల నుండి 3 లక్షల రూపాయలకు పెరగడానికి ఒక నెల మాత్రమే పట్టింది. బుధవారం కిలో వెండిపై రూ.10 వేలు పెరిగి రూ.3,45,000 వద్ద ట్రేడవుతోంది. ఇలా రోజురోజుకు పెరుగుతూనే పోతోంది. ఇటీవలి కాలం నుంచి వెండి ధర భారీగా పెరుగుతోంది. రూ.1 లక్ష నుండి రూ.2 లక్షలకు చేరుకోవడానికి 14 నెలలు పట్టింది. అక్టోబర్ 2024లో వెండి ధర కిలోకు రూ.1 లక్షకు పెరిగింది. దీని తర్వాత వెండి ధరలు బాగా పెరుగుతూనే ఉన్నాయి . ధర నిరంతరం పెరిగిన సందర్భాలు చాలా ఉన్నాయి. దాదాపు 12 నెలల తర్వాత డిసెంబర్ 2025లో అది కిలోకు రూ.2 లక్షలకు చేరుకుంది.వెండి రూ.1 లక్ష నుండి రూ.2 లక్షలకు చేరుకోవడానికి 14 నెలలు పట్టి ఉండవచ్చు. కానీ రూ.2 లక్షల నుండి రూ.3 లక్షలకు చేరుకోవడానికి కేవలం ఒక నెల మాత్రమే పట్టింది. డిసెంబర్ 2025లో వీజశలో వెండి ధర కిలోకు రూ.2 లక్షలకు చేరుకుంది. జనవరి 19న రూ.3 లక్షల 18 వేలకు చేరగా, అదే జనవరి 20వ తేదీన కిలో వెండి ధర రూ.3,40,000లకు చేరింది. ఇక 21న రూ.3,45,000 చేరింది.

**వెండి ఎందుకు పెరుగుతోంది?**

వెండి ధర పెరగడానికి అతిపెద్ద కారణం ప్రపంచ ఉద్రిక్తత, పరిశ్రమలో దాని డిమాండ్ పెరుగుదల.

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గ్రీన్?ల్యాండ్?పై సుంకాలు విధిస్తామని బెదిరించడంతో అమెరికా, యూరప్ మధ్య వాణిజ్య వివాదం తీవ్రమవుతోంది.ట్రంప్ పరిపాలన ఫెడరల్ రిజర్వ్ పై చర్య తీసుకోవచ్చని మార్కెట్లలో చర్చ కూడా జరుగుతోంది.అమెరికా వడ్డీ రేటును మరింత తగ్గిస్తుందనే అంచనాల కారణంగా వెండి ధరలు కూడా పెరిగాయి.వెండిని సౌరశక్తి, విద్యుత్ వాహనాలు, ఎలక్ట్రానిక్స్ వంటి రంగాలలో ఉపయోగిస్తారు.దీని సరఫరా గణనీయంగా తగ్గింది. డిమాండ్ పెరగడం, సరఫరా తగ్గడం వల్ల ఈ పెరుగుదల మరింతగా ఉంది.

**ధర మరింత తగ్గవచ్చు:**

ఇటీవలి ఆగ్?మాంట్ నివేదికను చూస్తే వెండి ధర నుంచి ఉపశమనం కలిగించే అవకాశం ఉందని తెలిపింది. ఔన్సుకు వి84 లేదా కిలోగ్రాముకు రూ.260,000 కు తగ్గవచ్చని అంచనా వేసింది. దీని తర్వాత ధరలు తిరిగి పుంజుకుంటాయి. వేగవంతమైన పెరుగుదల లాభాల స్వీకరణకు దారితీస్తుందని విశ్లేషకులు హెచ్చరించారు

## యూరియా యాప్ విధానం రద్దు చేయాలి...

### అన్నదాతల ఆవేదన నిజాంపేటలో రోడ్డుపై బైఠాయించిన రైతులు...



మెదక్// : యూరియా పంపిణీలో ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త యాప్ విధానంపై రైతులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. మెదక్ జిల్లా నిజాంపేట మండల కేంద్రంలో శనివారం యూరియా కోసం వచ్చిన రైతులు ఇబ్బందులు ఎదుర్కొని ఆందోళనకు దిగారు.ఫర్టిలైజర్ దుకాణాలకు యూరియా సరఫరా అయిన వెంటనే యాప్ ద్వారా బుకింగ్ ప్రక్రియ ప్రారంభమవుతోందని, అయితే కేవలం ఐదు నిమిషాల వ్యవధిలోనే మొత్తం యూరియా బస్తాలు బుక్ అయిపోయాయని దుకాణదారులు చెప్పడంతో రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు.తాము రోజంతా వేచి చూసినా యూరియా అందడం లేదని, యాప్ విధానం కారణంగా అసలైన రైతులకు నష్టం జరుగుతోందని రైతులు వాపోయారు. చిన్న, సన్నకారు రైతులకు ఈ విధానం మరింత ఇబ్బందిగా మారిందని ఆరోపించారు. యూరియా పంపిణీలో యాప్ విధానాన్ని వెంటనే రద్దు చేసి, గతంలో మాదిరిగానే రైతుల పాస్‌బుక్‌ల ఆధారంగా యూరియా అందించాలని డిమాండ్ చేస్తూ రైతులు రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు.అధికారులు స్పందించి యూరియా సరఫరా సమస్యను పరిష్కరించాలని, రైతులకు అవసరమైన సమయంలో ఎరువులు అందేలా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ సందర్భంగా పలువురు రైతులు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.

## రాజన్న సిరిసిల్ల జిల్లాలో పోలీస్ బాస్ మానవతా సేవ...

### వృద్ధాశ్రమానికి నిత్యావసరాలు అందించిన ఎస్పీ మహేష్ బి.గితే...



సిరిసిల్లటౌన్//: మానవతా సేవలో రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీస్ శాఖ మరోసారి తన ప్రత్యేకతను చాటుకుంది. గంభీరావుపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని అభాగ్యుల వృద్ధాశ్రమాన్ని జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే సందర్శించి వృద్ధులకు అండగా నిలిచారు. వృద్ధాశ్రమానికి చేరుకున్న ఎస్పీ మహేష్ బి.గితే అక్కడ ఆశ్రయం పొందుతున్న వృద్ధులతో ఆప్యాయంగా మాట్లాడారు. వారి ఆరోగ్య పరిస్థితులు, యోగక్షేమాలు అడిగి తెలుసుకుని, ఆశ్రమంలో ఎదురవుతున్న సమస్యలను నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వృద్ధులకు అవసరమైన నిత్యావసర సరుకులను ఎస్పీ అందజేశారు. పండ్లు, బియ్యం, కిరాణా సరుకులతో పాటు ఇతర అవసరమైన వస్తువులను స్వయంగా పంపిణీ చేసి వృద్ధుల్లో ఆనందాన్ని నింపారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ వృద్ధులు, నిరాశ్రయులు, అనాథల సంక్షేమం పట్ల ప్రతి ఒక్కరూ బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు. వృద్ధులకు సేవ చేయడం గొప్ప మానవతా ధర్మమని, వారికి అండగా నిలవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు.ఆపదలో ఉన్న వారికి సహాయం అందించడంలో రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ముందుంటుందని ఎస్పీ మహేష్ బి.గితే తెలిపారు. పోలీస్ శాఖ కేవలం శాంతి భద్రతల పరిరక్షణకే కాకుండా సామాజిక సేవా కార్యక్రమాల్లోనూ తన వంతు పాత్ర పోషిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీ నాగేంద్రచారి, సీఐ వెంకటేష్, ఎస్ఐ శ్రీకాంత్‌తో పాటు వృద్ధాశ్రమ నిర్వాహకులు, సభ్యులు పాల్గొన్నారు. వృద్ధాశ్రమంలో పోలీస్ శాఖ తరఫున నిర్వహించిన సేవా కార్యక్రమం పట్ల పలువురు అభినందనలు తెలిపారు.



## వేములవాడ బైపాస్ రోడ్డుకు త్వరలో సరికొత్త వెలుగులు...

### ప్రమాదాల నివారణకు సెంటర్ లైటింగ్ పనులు శరవేగంగా...

### ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చొరవతో పట్టణాభివృద్ధికి ఊతం...



వేములవాడ// : వేములవాడ పట్టణ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు అన్నారు. పట్టణంలో ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడంలో భాగంగా చేపడుతున్న అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు.ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రత్యేక చొరవతో వేములవాడ బైపాస్ రోడ్డులో చేపడుతున్న సెంటర్ లైటింగ్ ఏర్పాటు పనులు తుది దశకు చేరుకుంటున్నాయి. ఈ పనుల పురోగతిని మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, మున్సిపల్ కమిషనర్ లోకేష్‌తో కలిసి పరిశీలించారు.బైపాస్ రోడ్డులో జరుగుతున్న విద్యుత్ స్తంభాల ఏర్పాటు, వైరింగ్ పనులను పరిశీలించిన వారు ఇంజనీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్లను పనుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. రాత్రి సమయాల్లో ప్రయాణించే వాహనదారుల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ పనులను వేగవంతం చేయాలని సూచించారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ..బైపాస్ రోడ్డులో వెలుతురు సదుపాయం లేక పోవడంతో రాత్రి వేళల్లో ప్రమాదాల అవకాశాలు ఉన్నాయని, వాటిని నివారించేందుకు సెంటర్ లైటింగ్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.సెంటర్ లైటింగ్ అందుబాటులోకి వస్తే వాహన దారులకు సురక్షిత ప్రయాణం కలుగుతుందని, చీకటి కారణంగా జరిగే ప్రమాదాలు తగ్గుతాయని అధికారులు పేర్కొన్నారు. పట్టణ ప్రజలతో పాటు వేములవాడ రాజన్న దర్శనానికి వచ్చే భక్తులకు సైతం సౌకర్యవంతమైన ప్రయాణ వాతావరణం కల్పించడమే లక్ష్యమని తెలిపారు.ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సహకారంతో వేములవాడ పట్టణాన్ని మరింత అభివృద్ధి దిశగా తీసుకెళ్తామని, మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక చర్యలు కొనసాగుతాయని మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు వెల్లడించారు.

## ప్రైవేట్ పాఠశాలల అధిక ఫీజులను నియంత్రించాలి: బీఆర్ఎస్వీ




మిర్యాలగూడ/ : మిర్యాలగూడ మండలంలోని ప్రైవేట్ పాఠశాలలు వసూలు చేస్తున్న అధిక ఫీజులను వెంటనే నియంత్రించాలని బీఆర్ఎస్వీ రాష్ట్ర కార్యదర్శి షోయబ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం మండల విద్యాశాఖ అధికారి (ఎంఈఓ)కు వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మిర్యాలగూడ నియోజకవర్గంలోని ప్రైవేట్ పాఠశాలలు విద్యార్థుల నుంచి విచ్చలవిడిగా ఫీజులు వసూలు చేస్తూ పేద, మధ్యతరగతి కుటుంబాలపై ఆర్థిక భారం మోపుతున్నాయని ఆరోపించారు. తమ పిల్లలకు మంచి విద్య అందించాలనే ఆశతో ప్రైవేట్ పాఠశాలల్లో చేర్పిస్తున్న తల్లిదండ్రులు అధిక ఫీజుల కారణంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.ప్రైవేట్ పాఠశాలల ఫీజుల నియంత్రణ బాధ్యత విద్యాశాఖపై ఉందని, అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. లేనిపక్షంలో బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కొరత వల్ల విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. పాఠశాలల్లో అవసరమైన వసతులను కల్పించి విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం అందించేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

# స్నేహితులను భయపెట్టబోయి ప్రాణాలు కోల్పోయిన యువకుడు...

### కట్లపాము పిల్ల కాటుతో వ్యాపారవేత్త మృతి...

### మొయినాబాద్ ఫామ్‌హౌస్ ఘటనకు సంబంధించిన వీడియో వైరల్...



హైదరాబాద్// : స్నేహితులను సరదాగా భయపెట్టాలని చేసిన ఒక నిర్లక్ష్య చర్య యువ వ్యాపారవేత్త ప్రాణాలను బలితీసుకుంది. కట్ల పాము పిల్లను చేతిలోకి తీసుకుని ఆటలాడుతుండగా అది కాటేయడంతో చికిత్స పొందుతూ యువకుడు మృతి చెందాడు. ఈ విషాదకర ఘటన హైదరాబాద్ శివారులోని మొయినాబాద్‌లో చోటుచేసుకుంది. ఘటనకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.వివరాల్లోకి వెళ్తే.. హైదరాబాద్‌లోని రాజేంద్రనగర్‌కు చెందిన నవాబ్ జయ్యద్ ఖుమైద్ మొహిద్దీన్ (30) వ్యాపారవేత్తగా పనిచేస్తున్నాడు. ఇటీవల తన స్నేహితులతో కలిసి మొయినాబాద్ ప్రాంతంలోని ఓ ఫామ్‌హౌస్‌కు వెళ్లి సరదాగా గడిపాడు. ఈ క్రమంలో అక్కడకు వచ్చిన కట్లపాము పిల్లను గమనించిన నవాబ్ దాన్ని చేతులతో పట్టుకున్నాడు. అనంతరం ఆ పాముతో తన స్నేహితులను భయపెట్టేందుకు ప్రయత్నించాడు.పామును చేతిలో పట్టుకుని పరచకాలు ఆడుతుండగా అది ఒక్కసారిగా అతని కుడి చేతి బొటనవేలిపై కాటేసింది. అయితే పాము చిన్నదే కావడంతో పెద్దగా ప్రమాదం ఉండదని భావించిన నవాబ్ ఘటనను అంతగా పట్టించుకోలేదు. స్నేహితులు ఆస్పత్రికి వెళ్లాలని సూచించినప్పటికీ తనకు ఎలాంటి ఇబ్బంది లేదని, చికిత్స అవసరం లేదని చెప్పినట్లు సమాచారం.అయితే కొద్దిసేపటికే కట్లపాము విషం ప్రభావం చూపడం ప్రారంభమైంది. ముందుగా శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది ఏర్పడగా, అనంతరం ఆరోగ్య పరిస్థితి వేగంగా క్షీణించింది. దీంతో ఆందోళన చెందిన స్నేహితులు వెంటనే అతడిని హైదరాబాద్‌లోని ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. అక్కడ వైద్యులు అత్యవసర చికిత్స అందించినప్పటికీ ఫలితం లేకపోయింది. అప్పటికే విషం శరీరమంతా వ్యాపించడంతో నవాబ్ మృతి చెందినట్లు వైద్యులు వెల్లడించారు.ఈ ఘటనతో కుటుంబ సభ్యులు, స్నేహితులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. చిన్న పామైనా విషపూరిత జాతికి చెందినదైతే ప్రాణాంతకంగా మారే అవకాశం ఉంటుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. పాముకాటు జరిగిన వెంటనే వైద్య చికిత్స తీసుకోవడం అత్యంత అవసరమని సూచిస్తున్నారు.కాగా, నవాబ్ పామును చేతిలో పట్టుకుని స్నేహితులను భయపెట్టే ప్రయత్నం చేస్తున్న సమయంలో తీసిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో విస్తృతంగా వైరల్ అవుతోంది. ఈ ఘటన పట్ల నెటిజన్లు దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ, అడవి జీవులతో నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని సూచిస్తున్నారు.

## ప్రియుడి కోసం కన్నకొడుకును హతమార్చిన తల్లి...

### 20 రోజుల తర్వాత వెలుగులోకి వచ్చిన దారుణం...



సిద్దిపేట//: సిద్దిపేట జిల్లాలో అమానుష ఘటన వెలుగుచూసింది. ప్రియుడితో ఏకాంతంగా గడపడానికి అడ్డుగా వస్తున్నాడనే కారణంతో ఓ తల్లి తన రెండేళ్ల కుమారుడిని హత్య చేసిన ఘటన సంచలనం రేపింది. ఫిట్స్ రావడంతో బాలుడు మృతి చెందాడని కుటుంబ సభ్యులను నమ్మించినప్పటికీ, తండ్రికి అనుమానం రావడంతో అసలు విషయం 20 రోజుల తర్వాత బయటపడింది.పోలీసుల వివరాల ప్రకారం, సిద్దిపేట జిల్లా జగదేవ్‌పూర్ మండలం తీగుల్ గ్రామానికి చెందిన స్వామి క్యాబ్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. ఆయన భార్య జ్యోతి, రెండేళ్ల కుమారుడు హరికృష్ణతో కలిసి కీసర పోలీస్‌స్టేషన్ పరిధిలో నివసిస్తోంది. ఈ క్రమంలో జ్యోతి నవీన్ అనే వ్యక్తితో వివాహేతర సంబంధం కొనసాగిస్తున్నట్లు తెలుస్తోంది. భర్త ఇంట్లో లేని సమయంలో నవీన్‌ను ఇంటికి పిలుచుకునేదని పోలీసులు తెలిపారు.ఇద్దరూ ఇంట్లో కలిసి ఉన్న సమయంలో చిన్నారి తరచూ ఏడవడంతో నవీన్‌కు చిరాకు కలిగిందని, బాలుడు తమకు అడ్డుగా ఉన్నాడని భావించి హత్యకు కుట్ర పన్నినట్లు విచారణలో వెల్లడైంది. ఈ నేపథ్యంలో జ్యోతి, నవీన్ కలిసి బాలుడిపై దాడి చేసి హత్య చేసినట్లు పోలీసులు గుర్తించారు.అనంతరం జ్యోతి నాటకీయంగా వ్యవహరించి, భర్త ఇంటికి వచ్చిన తర్వాత బాలుడికి అకస్మాత్తుగా ఫిట్స్ వచ్చి మృతి చెందాడని చెప్పింది. భార్య మాటలను నమ్మిన స్వామి అదే రోజు రాత్రి కుమారుడి మృతదేహాన్ని స్వగ్రామమైన తీగుల్‌కు తీసుకెళ్లి అంత్యక్రియలు నిర్వహించాడు.అయితే కొద్ది రోజుల తర్వాత భార్య ప్రవర్తనలో మార్పులు గమనించిన స్వామికి అనుమానం కలిగింది. ఇంట్లో రక్తపు మరకలు కనిపించడంతో అనుమానం మరింత బలపడింది. దీంతో తన కుమారుడి మృతిపై పోలీసులకు ఫిర్యాదు చేశాడు.కేసు నమోదు చేసుకున్న పోలీసులు విచారణ చేపట్టగా జ్యోతి నేరాన్ని అంగీకరించినట్లు సమాచారం. ఈ ఘటనలో జ్యోతిని పోలీసులు అరెస్టు చేయగా, ప్రధాన నిందితుడు నవీన్ పరారీలో ఉన్నాడు. అతడి కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని పోలీసులు తెలిపారు.ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. కన్నతల్లి చేతుల్లోనే అమాయక బాలుడు ప్రాణాలు కోల్పోవడం పట్ల గ్రామస్తులు దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు.

### గుండ్లసింగారంలో ఉద్రిక్తత..

## పేదల గుడిసెల తొలగింపు...

హన్మకొండ// : హన్మకొండ జిల్లా గుండ్లసింగారం గ్రామంలో శనివారం ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ప్రభుత్వ భూమిలో ఏర్పాటు చేసిన పేదల గుడిసెలను రెవెన్యూ అధికారులు భారీ పోలీసు బందోబస్తుతో తొలగించారు. ఈ సందర్భంగా స్థానికులు, సీపీఐ నాయకులు కూల్చివేతలను అడ్డుకునేందుకు ప్రయత్నించడంతో కొంతసేపు ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది.సీపీఐ ఆధ్వర్యంలో భూమిలేని పేదలకు ఆశ్రయం కల్పించాలనే ఉద్దేశంతో ఇటీవల ప్రభుత్వ భూమిలో గుడిసెలు ఏర్పాటు చేశారు. అయితే ఆ భూమి ప్రభుత్వానికి చెందినదని, అక్రమ ఆక్రమణలను తొలగించడం తమ విధి అని రెవెన్యూ అధికారులు స్పష్టం చేశారు. ఈ మేరకు అధికారులు శనివారం ఉదయం భారీ పోలీసు బలగాల సహాయంతో గుడిసెల తొలగింపు కార్యక్రమాన్ని చేపట్టారు.గుడిసెల కూల్చివేతకు వ్యతిరేకంగా స్థానికులు, మహిళలు, సీపీఐ కార్యకర్తలు నిరసనకు దిగారు. పేదలకు నివాస స్థలాలు కేటాయించకుండా గుడిసెలను తొలగించడం అన్యాయమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు కూల్చివేతలను నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ ఆందోళన చేపట్టారు.పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు రంగంలోకి దిగి నిరసనకారులను చెదరగొట్టారు. కూల్చివేతలను అడ్డుకునే ప్రయత్నం చేసిన పలువురిని అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. దీంతో అక్కడ కొంతసేపు ఉద్రిక్తత నెలకొంది.ఈ సందర్భంగా రెవెన్యూ అధికారులు మాట్లాడుతూ, ప్రభుత్వ భూములను ఆక్రమించడం చట్టవిరుద్ధమని, అక్రమ ఆక్రమణల తొలగింపు కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు. ప్రభుత్వ భూములను పరిరక్షించేందుకు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.మరోవైపు, భూమిలేని పేదలకు ప్రభుత్వం ప్రత్యామ్నాయంగా నివాస స్థలాలు కేటాయించాలని సీపీఐ నాయకులు డిమాండ్ చేశారు. పేదల సమస్యలను పరిష్కరించకుండా బలవంతంగా గుడిసెలను తొలగించడం సరైన చర్య కాదని విమర్శించారు.గుండ్లసింగారంలో చోటుచేసుకున్న ఈ ఘటన స్థానికంగా చర్చనీయాంశంగా మారగా, గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తును కొనసాగిస్తున్నారు.

## పోక్సో కేసులో బండి సాయి భగీరథ్‌కు బెయిల్...



హైదరాబాద్// : మైనర్ బాలికపై లైంగిక దాడి ఆరోపణలతో నమోదైన పోక్సో కేసులో నిందితుడైన బండి సాయి భగీరథ్‌కు మల్కాజ్‌గిరి కోర్టు బెయిల్ మంజూరు చేసింది. ఇటీవల సైబరాబాద్ పోలీసులు బండి సాయి భగీరథ్‌ను అదుపులోకి తీసుకుని అనంతరం చర్లపల్లి జైలుకు తరలించిన విషయం తెలిసిందే.బండి సాయి భగీరథ్ దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌పై విచారణ జరిపిన కోర్టు, ప్రభుత్వ తరపు న్యాయవాదుల నుంచి గట్టి అభ్యంతరాలు వ్యక్తం కాకపోవడంతో బెయిల్ మంజూరు చేసినట్లు సమాచారం. ఈ పరిణామం కేసు దర్యాప్తు, న్యాయపరమైన ప్రక్రియలపై చర్చకు దారితీసింది.ఇదిలా ఉండగా, కేసుకు సంబంధించి బాధితులను వేధించినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మరియు ఇతరుల పేర్లను ఇప్పటివరకు నిందితుల జాబితాలో చేర్చక పోవడంపై పలు వర్గాలు ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి. అలాగే కేసులో ఇప్పటివరకు చార్జ్‌షీట్ దాఖలు కాకపోవడం, దర్యాప్తు పురోగతిపై బాధిత కుటుంబానికి పూర్తి వివరాలు అందించలేదన్న ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి.కేసు విచారణలో పోలీసు అధికారులు, ప్రభుత్వ న్యాయవాదుల వ్యవహార శైలిపై కూడా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. అయితే ఈ ఆరోపణలపై అధికారికంగా పోలీసు శాఖ లేదా సంబంధిత అధికారులు ఇప్పటివరకు ఎలాంటి ప్రకటన చేయలేదు.కేసు దర్యాప్తు కొనసాగుతున్న నేపథ్యంలో తదుపరి పరిణామాలపై ఆసక్తి నెలకొంది.

## అక్రమ ఇసుక రవాణాను అడ్డుకుంటే బెదిరింపులు...

### ఇసుక మాఫియాపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు...



నారాయణపేట// : అక్రమ ఇసుక రవాణాను అడ్డుకుంటే అంతు చూస్తామని బెదిరిస్తున్న ఇసుక మాఫియాపై కఠిన చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ నాయకులు కృష్ణా పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు బీఆర్ఎస్ యువ నాయకుడు శివరాజ్ పటేల్ మీడియాతో మాట్లాడారు.నారాయణపేట జిల్లా కృష్ణా మండల పరిధిలోని గురుజాల్, వాసునగర్, టైరోడ్ మూడుమాల్ సమీపంలోని కృష్ణానదిలో రాత్రి వేళల్లో పెద్ద ఎత్తున అక్రమ ఇసుక తవ్వకాలు, రవాణా కొనసాగుతున్నాయని ఆయన ఆరోపించారు. పోలీసు, రెవెన్యూ అధికారుల అండదండలతో ఈ వ్యవహారం సాగుతోందని పేర్కొన్నారు.రాష్ట్రంలోని ఓ మంత్రి మద్దతుతో ప్రతిరోజూ 50 నుంచి 100 ట్రిప్పర్ల ద్వారా అక్రమంగా ఇసుకను కర్ణాటకకు తరలిస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలిపారు. అక్రమ ఇసుక రవాణాను అడ్డుకునేందుకు ప్రయత్నించే వారిని ఇసుక మాఫియా బెదిరించడంతో పాటు భౌతిక దాడులకు కూడా పాల్పడుతోందని ఆరోపించారు.బెదిరింపులకు పాల్పడిన వ్యక్తులపై వెంటనే కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరినట్లు తెలిపారు. ఈ విషయమై జిల్లా ఎస్పీకి కూడా ప్రత్యేకంగా ఫిర్యాదు చేసినట్లు శివరాజ్ పటేల్ వెల్లడించారు. అక్రమ ఇసుక రవాణాపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు.

### చిట్టీల వ్యాపారం నిర్వహిస్తున్న

## ప్రభుత్వ ఉపాధ్యాయుడు సస్పెండ్...




హన్మకొండ// : ప్రభుత్వ ఉద్యోగ నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేటు చిట్టీల వ్యాపారం నిర్వహిస్తూ, ఆర్థిక లావాదేవీల్లో అక్రమాలకు పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ప్రభుత్వ ఉపాధ్యాయుడిపై విద్యాశాఖ చర్యలు తీసుకుంది. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో గణిత ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న కలువల ఎల్లయ్యను సస్పెండ్ చేస్తూ జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈవో) గిరిరాజ్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు.ఇటీవల కలువల ఎల్లయ్య ప్రభుత్వ సేవా నిబంధనలను ఉల్లంఘిస్తూ ప్రైవేటుగా చిట్టీల వ్యాపారం నిర్వహిస్తున్నారని, పలువురు వ్యక్తుల నుంచి డబ్బులు సేకరించి మోసాలకు పాల్పడుతున్నారని జిల్లా అధికారులకు ఫిర్యాదులు అందాయి. ఈ ఫిర్యాదులను తీవ్రంగా పరిగణించిన జిల్లా కలెక్టర్ విషయంపై సమగ్ర విచారణ నిర్వహించేందుకు ప్రత్యేక కమిటీని నియమించారు.ప్రత్యేక కమిటీ బాధితులు, సంబంధిత వ్యక్తుల నుంచి వివరాలు సేకరించి ప్రాథమిక విచారణ చేపట్టింది. విచారణలో ఉపాధ్యాయుడు ప్రభుత్వ ఉద్యోగిగా కొనసాగుతూనే ప్రైవేటు ఆర్థిక కార్యకలాపాలు నిర్వహించినట్లు, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించినట్లు తేలినట్లు సమాచారం. కమిటీ నివేదిక ఆధారంగా విద్యాశాఖ అధికారులు చర్యలు చేపట్టి ఎల్లయ్యను తక్షణ ప్రభావంతో సస్పెండ్ చేశారు.ఈ ఘటన జిల్లాలో చర్చనీయాంశంగా మారింది. ప్రభుత్వ ఉద్యోగులు సేవా నిబంధనలను కచ్చితంగా పాటించాలని, ఉల్లంఘనలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని విద్యాశాఖ అధికారులు స్పష్టం చేశారు. ఇదే వ్యవహారంపై మరింత లోతైన విచారణ కొనసాగుతుండగా, పూర్తి స్థాయి నివేదిక ఆధారంగా తదుపరి చర్యలు తీసుకునే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

### ప్రభుత్వ కళాశాలకు పూర్వ విద్యార్థుల నుంచి

## నీటి ట్యాంక్ బహూకరణ...




ధర్మారం//: పెద్దపల్లి జిల్లా ధర్మారం మండల కేంద్రంలోని ప్రభుత్వ కళాశాలకు పూర్వ విద్యార్థులు 2 వేల లీటర్ల సామర్థ్యం గల ఫైబర్ నీటి ట్యాంక్‌ను శనివారం బహూకరించారు. కళాశాలలో విద్యనభ్యసించిన మాజీ విద్యార్థులు కలిసి పూర్వ విద్యార్థుల సంఘాన్ని ఏర్పాటు చేసుకుని విద్యార్థుల తాగునీటి సౌకర్యం కోసం ఈ ట్యాంక్‌ను అందజేశారు.ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు తమ వంతు విరాళాలుగా రూ.14 వేల మేర నిధులు సమీకరించి ట్యాంక్‌ను కొనుగోలు చేశారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ దురిశెట్టి అనంత రామకృష్ణకు ట్యాంక్‌ను అందజేశారు.కళాశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులు తమ విద్యాసంస్థ పట్ల ఉన్న అనుబంధంతో నీటి సౌకర్యం కోసం ట్యాంక్‌ను బహూకరించడం అభినందనీయమని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థుల సేవా భావాన్ని ఆయన కొనియాడారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, పూర్వ విద్యార్థుల సంఘం ప్రధాన కార్యదర్శి గోళ్లే మహేష్, కోశాధికారి కాల్వ నాగరాజు, సభ్యులు జాడి రాజశేఖర్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## ఏసీబీకి చిక్కిన నరహరి బ్యాంకు లాకర్‌లో రూ.1.5 కోట్లు నగదు...



హైదరాబాద్// : ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో ఏసీబీ వలలో చిక్కిన ల్యాండ్స్ అండ్ సర్వే శాఖ డిప్యూటీ డైరెక్టర్ సుంకరి నరహరికి సంబంధించిన అక్రమాస్తుల వ్యవహారంలో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఇప్పటికే పలుచోట్ల నిర్వహించిన సోదాల్లో భారీ స్థాయిలో ఆస్తులు, నగదు, పత్రాలు గుర్తించిన అధికారులు తాజాగా నరహరి పేరుతో ఉన్న బ్యాంకు లాకర్‌లో రూ.1.5 కోట్ల నగదును స్వాధీనం చేసుకున్నారు.అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు శాలిబండ ప్రాంతంలోని కెనరా బ్యాంకు శాఖలో నరహరి నిర్వహిస్తున్న లాకర్‌ను శనివారం తెరిచి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా లాకర్‌లో భారీ మొత్తంలో నగదు నిల్వ ఉంచినట్లు గుర్తించారు. లెక్కింపు అనంతరం అందులో మొత్తం రూ.1.5 కోట్ల నగదు ఉన్నట్లు అధికారులు నిర్ధారించారు. నగదును స్వాధీనం చేసుకుని పంచనామా నిర్వహించారు. ఇప్పటికే నరహరి నివాసాలు, కార్యాలయాలు మరియు బంధువుల ఇళ్లలో ఏసీబీ అధికారులు విస్తృత సోదాలు చేపట్టగా, పలు స్థిరాస్తులు, బ్యాంకు డిపాజిట్లు, విలువైన పత్రాలు, బంగారు ఆభరణాలకు సంబంధించిన ఆధారాలు లభించినట్లు సమాచారం. తాజాగా లాకర్‌లో బయటపడిన భారీ నగదు కేసు తీవ్రతను మరింత పెంచింది.అంతే కాకుండా సోదాల సందర్భంగా గుర్తించిన మరో బ్యాంకు లాకర్‌ను కూడా అధికారులు త్వరలో తెరవనున్నారు. అందులో మరిన్ని నగదు నిల్వలు లేదా విలువైన ఆస్తులు ఉండే అవకాశం ఉందని భావిస్తున్నారు. రెండో లాకర్ తనిఖీ పూర్తయిన తర్వాత నరహరి అక్రమాస్తుల పూర్తి విలువపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది. ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో సేకరించిన ఆధారాల ఆధారంగా ఏసీబీ అధికారులు నరహరిపై విచారణను మరింత వేగవంతం చేశారు. స్వాధీనం చేసుకున్న నగదు, ఆస్తుల మూలాలపై కూడా ఆరా తీస్తున్నారు. కేసుకు సంబంధించి పూర్తి వివరాలను త్వరలో అధికారికంగా వెల్లడించే అవకాశం ఉంది.

## బీఎల్‌వోలకు పూర్తి స్థాయిలో శిక్షణ ఇచ్చాం సుదర్శన్ రెడ్డి

హైదరాబాద్/ : రాష్ట్రంలో చేపట్టనున్న సర్వే ప్రక్రియను పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు బూత్ స్థాయి అధికారులకు (బీఎల్‌వోలు) పూర్తి స్థాయిలో శిక్షణ అందించినట్లు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సీఈఓ) సుదర్శన్ రెడ్డి తెలిపారు. సర్వే నేపథ్యంలో శనివారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.సర్వే ప్రక్రియలో భాగంగా డేటా ఎంట్రీ ఆపరేటర్లను కూడా నియమిస్తున్నామని వెల్లడించారు. బీఎల్‌వోలు క్షేత్రస్థాయిలో సేకరించే వివరాలను సంబంధిత ఫారమ్‌ల ద్వారా ముసాయిదా జాబితాలో పొందుపరుస్తామని చెప్పారు. ప్రజలు తమ ఎన్యూమరేషన్ ఫారమ్‌లను ఈ ఏడాది జూలై 25లోపు తప్పనిసరిగా సమర్పించాలని సూచించారు.సర్వే ప్రక్రియపై రాజకీయ పార్టీలకు పూర్తి అవగాహన కల్పించేందుకు జిల్లాల వారీగా సమావేశాలు నిర్వహించాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో ఇప్పటికే 80 శాతం మేర మ్యాపింగ్ ప్రక్రియ పూర్తయిందని పేర్కొన్నారు.ప్రభుత్వం జారీ చేసిన గుర్తింపు, నివాస ధ్రువీకరణ పత్రాలను కూడా సర్వేలో అంగీకరిస్తామని సుదర్శన్ రెడ్డి స్పష్టం చేశారు. 2002 సంవత్సరంలోనే ఓటరు జాబితాతో అనుసంధానమైన వ్యక్తులు అదనపు పత్రాలు సమర్పించాల్సిన అవసరం లేదని తెలిపారు.సర్వే ప్రక్రియను సకాలంలో పూర్తి చేసి, ఖచ్చితమైన వివరాలతో ఓటరు జాబితాను సిద్ధం చేయడమే లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ప్రజలు, రాజకీయ పార్టీలు, అధికారులు సమన్వయంతో పనిచేస్తే ఈ ప్రక్రియ విజయవంతమవుతుందని సుదర్శన్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.

Printed , Published and Owned by POLAGONI ALIVELU, and Printed at Smilys Online, 6-7-48, Vanasthalipuram, Shopping Complex, Rangareddy-500070. Telangana State and Published from 17-10-25, Plot No.H.No. 4-136/12, Turkayamjal Journalist Colony, Rangareddy501510, Telangana State. Editor: POLAGONI ALIVELU. PRGI No. TGTEL/25/A3190. Phone No: +91 7989151815